

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 1, మే 2026 | 16 పేజీలు


### మున్సిపల్ నల్లా బిల్లుల డిజిటల్

# గందరగోళం..!



కట్టిన బిల్లుల బుక్స్ గల్లంతు..?!

ప్రజల్లో రేకెత్తిస్తున్న అనుమానాలు..!!

అధికారుల నిర్లక్ష్యంతో మున్సిపల్ ఆదాయానికి లోటు

కలెక్టర్ జోక్యం చేసుకోవాలని పట్టణ ప్రజల ఆకాంక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో నీటి (నల్లా) బిల్లుల వ్యవహారం రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. సాధారణంగా ప్రతీనెలకు ఒక్క బిల్లు జారీకావాల్సి ఉండగా, అనేక ఖాతాల్లో సంవత్సరాల కొద్దీ బకాయిలను ఒకేసారి చూపించడం ప్రజలను అయోమయానికి గురిచేస్తోంది. పట్టణ ప్రజల వేదన ఏమిటంటే.. 2016 నుంచే నల్లా బిల్లులను పూర్తిగా ఆన్లైన్‌లోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను పలుమార్లు కోరుతున్నప్పటికీ, ప్రతీసారి రేపుచూస్తాం.. త్వరలో చేస్తాం..” అనే హామీలకే పరిమితమవుతున్నారే తప్ప, అమలుమాత్రం జరగడం లేదని ఆరోపిస్తున్నారు.

2లో

## చైతన్య దినోత్సవం

# మేడే



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** ఐక్య ఉద్యమాలు చేపట్టారు. రాజీలేని పోరాటాలు సాగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళనల ద్వారా ఒత్తిడి తెచ్చారు. పలు సమస్యలను పరిష్కరించుకున్నారు. నేటికీ సమస్యల పరిష్కారానికి పోరు సాగిస్తున్నారు. రాజీలేని పోరాటాలు చేస్తూ సమస్యల సాధన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు. కార్మిక లోకం కదం తొక్కితే సాధించలేని లంటూ లేదు. ప్రభుత్వాల ఒత్తిడికి భయపడకుండా ఆందోళనలో పోలీసుల లాఠీలకు బెదరకుండా ఉద్యమాలే ఊపిరిగా భావించి నేటికీ సమస్యల సాధనకు పోరు సాగిస్తున్నారు కార్మికులు. కనీస వేతనాలు, పని గంటలు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై ఆందోళనలు చేస్తూ పాలకులను మేలుకొలుపుతున్నారు. ఈ క్రమంలోనే కార్మికులు సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ సమస్యలను సాధించుకునేందుకు గాను, కార్మికుల ఐక్యతను తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం మే ఒకటో తేదీన మే డే దినోత్సవాన్ని ఘనంగా కార్మికులు జరుపుకుంటారు.

2లో




- 1886లో చికాగోలో కార్మికుల పోరాట ఫలితమే మేడే
- ఎందరో కార్మికుల త్యాగ ఫలితమే కార్మిక దినోత్సవం
- పని గంటలు, కార్మిక చట్టాల అమలుకు పోరు
- ఇండియాలో 1923లో మొదటిసారిగా మేడే నిర్వహణ
- నేడు మేడే వేడుకల్లో కదం తొక్కనున్న కార్మిక లోకం










# చైతన్య దినోత్సవం మేడే

**1886లో చికాగోలో కార్మికుల పోరాట ఫలితమే మేడే**

**ఎందరో కార్మికుల త్యాగ ఫలితమే కార్మిక దినోత్సవం**

**పని గంటలు, కార్మిక చట్టాల అమలుకు పోరు**

**ఇండియాలో 1923లో మొదటిసారిగా మేడే నిర్వహణ**

**నేడు మేడే వేడుకల్లో కదం తొక్కనున్న కార్మిక లోకం**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** ఐక్య ఉద్యమాలు చేపట్టారు. రాజీలేని పోరాటాలు సాగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళనల ద్వారా ఒత్తిడి తెచ్చారు. పలు సమస్యలను పరిష్కరించుకున్నారు. నేటికీ సమస్యల పరిష్కారానికి పోరు సాగిస్తున్నారు. రాజీలేని పోరాటాలు చేస్తూ సమస్యల సాధన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు. కార్మిక లోకం కదం తొక్కితే సాధించలేని లంటూ లేదు. ప్రభుత్వాల ఒత్తిడికి భయపడకుండా ఆందోళనలో పోలీసుల లాఠీలకు బెదరకుండా ఉద్యమాలే ఊపిరిగా భావించి నేటికీ సమస్యల సాధనకు పోరు సాగిస్తున్నారు కార్మికులు. కనీస వేతనాలు, పని గంటలు, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై ఆందోళనలు చేస్తూ పాలకులను మేలుకొలుపుతున్నారు. ఈ క్రమంలోనే కార్మికులు సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ సమస్యలను సాధించుకునేందుకు గాను, కార్మికుల ఐక్యతను తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం మే ఒకటో తేదీన మే డే దినోత్సవాన్ని ఘనంగా కార్మికులు జరుపుకుంటారు. గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించి భారీ ర్యాలీలు చేపట్టి సభలు సమావేశాలు నిర్వహించి మేడే ప్రాధాన్యతను తెలియజేస్తారు. కార్మికులు సాధించిన విజయాలను వివరిస్తారు. సాధించాల్సిన సమస్యలపై ఎలా పోరు సాగించాలో మాట్లాడుతూ కార్మికులను చైతన్య పరుస్తారు. ఉమ్మడి జిల్లాలో నేడు మే డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కార్మిక సంఘాలు, వివిధ పార్టీల నాయకులు సిద్ధమవుతున్నారు. నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత వారం రోజులుగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ మే డే ను విజయవంతం చేయాలని అన్ని రంగాల కార్మికులు వేడుకల్లో పాల్గొనాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. భవన నిర్మాణ సంఘం, పెయింటర్స్, లారీ అసోసియేషన్, ఆటో అసోసియేషన్, గ్రామీణ హమాలీల సంఘం, సిపిఎం, సిపిఐ, ఏఐటీయూసీ, సిఐటియు తదితర సంఘాలు మేడే వేడుకలు విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అధిక దేశాలలో ఈ వేడుకలు జరుపుకుంటారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవం గా చెప్తుంటారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినోత్సవం. చికాగోలో 1886 సంవత్సరంలో కార్మికులు నిర్వహించిన ప్రదర్శన మేడే పుట్టుకకు పునాదివేసింది. ఈ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో ఎంతోమంది కార్మికులు పోలీసులు జరిపిన కాల్పుల్లో మృతి చెందారు. కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగులను అందించారు. కార్మికుల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న నేపథ్యంలో తిరుగుబాటు చేశారు. పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ల తప్ప అంటూ కార్మిక లోకం కదం తొక్కుతూ పోరాటాలు సాగించారు. కార్మికులు కూడా మనుషులే అంటూ కార్మికులకు కూడా శక్తి పరిమితులు ఉంటాయని బండ చాకిరి తాము చేయలేమంటూ పనిముట్లు కింద పడవేసి ఎనిమిది గంటలకు పని దినాల కోసం కార్మికులు పోరాటాలు చేశారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారు. ప్రాణాలను తృణప్రాయంగా అర్పించటం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని మరో ఎనిమిది గంటలు విశ్రాంతి, మరో ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పోరాటాల ద్వారా హక్కులను సాధించుకున్నారు. యాంత్రిక యుగం రాకముందు మనుషులు గంటలకు. బానిస బతుకుగా చెప్పుకునేవారు. మానవులు తమ విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నారు. భారతదేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్ లో 1862లో సమ్మె చేశారు. ఆ సమయంలో రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తే తాము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. మొదటగా కార్మికులు ఉద్యమాన్ని అమెరికాలోని ఫిలడెల్ఫియా లో పని గంటలు తగ్గింపు కోసం ప్రారంభించారు. కార్మికులు పరిశ్రమలు నడవకుండా స్తంభింపజేశారు. దీంతో 1837లో రోజుకు 10 గంటల పని దినాన్ని అమెరికా ప్రభుత్వం శాసనబద్దం చేసింది. 1923లో మొదటిసారి భారతదేశంలో మేడేను పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో కార్మిక వర్గంలో చైతన్యం పెరిగింది. అప్పటి నుంచే మేడేను నిర్వహిస్తున్నారు. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, పరిణామాలతో అసంఘటిత కార్మిక వర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోలేదు. ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మికులు జరిపిన పోరాటాలు ఫలించాయి. ఇప్పటికి కూడా ఐటి పారిశ్రామిక రంగాలలో అధిక గంటలు పనిచేస్తున్న కార్మికులు ఉన్నారు. ఆయా రంగాల్లో కార్మిక చట్టాల అమలుకు పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంతవరకు కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుంది. పాలకవర్గాలు బహుళ జాతి సంస్థలను దేశంలోకి ఆహ్వానిస్తూ పెట్టుబడులు పెట్టేలా చేస్తున్నాయి. దీంతో ఆయా సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు శ్రమదోపిడికి గురికాక తప్పడం లేదు. దీంతో పోరాటాల బాటపడుతున్నారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలలో, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో మే డే వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు కార్మిక లోకం సిద్ధమైంది. పారిశ్రామిక, వ్యవసాయ, ఐటీ, ఉత్పత్తి రంగాలలో కార్మికులు లేకపోతే పనులు ముందుకు సాగని పరిస్థితి. యంత్రాలను వినియోగిస్తున్నప్పటికీ కార్మికులు లేకపోతే యంత్రాలు సైతం ముందుకు వెళ్లలేవు. ఈ క్రమంలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమగ్ర చట్టాలను రూపొందించి అమలు చేయాలని వివిధ సంఘాల కార్మికులు పాలకులపై పోరాటాలు చేస్తున్నారు. నేడు నిర్వహించే మేడే వేడుకల్లో కార్మికులు కథం తొక్కనున్నారు.




# ప్లాస్టిక్‌పై యుద్ధం..

**ప్లాస్టిక్ నిషేధానికి ఓ న్యాయవాది పోరాటం**

**ప్లాస్టిక్ వాడొద్దని విస్తృత ప్రచారాలు**

**విద్యార్థులు యువతతో ప్లాస్టిక్ నిషేధ ప్రసారాలు**

**సీఎం పిఎం చీఫ్ జస్టిస్‌లకు పోస్టులో కార్డులు**

**ఎమ్మెల్యే ఎంపీలకు ప్లాస్టిక్ నిషేధించాలని ఉత్తరాలు**

**క్యాన్సర్‌ను జయించిన న్యాయవాది**

**ఇప్లాస్టిక్‌తో క్యాన్సర్ బారిన పడవద్దని పలు సూచనలు**

**ప్లాస్టిక్ నిషేధానికి దానికి ప్రజలు సహకరించాలి**

**ప్లాస్టిక్ నిషేధించాలని దీక్ష చేపడతాం**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఓ న్యాయవాది ప్లాస్టిక్ నిషేధించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టాడు. ఆ న్యాయవాది కి క్యాన్సర్ వచ్చి జేయించడంతో ఇతరులకు ప్లాస్టిక్తో క్యాన్సర్ బారిన పడవద్దని ప్లాస్టిక్ నిషేధిత ఉద్యమం చేపట్టారు. ప్లాస్టిక్ వాడవద్దని పట్టణంతో పాటు పలు గ్రామాల లో ప్రచారాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా గుల్లపేట గ్రామానికి చెందిన నాగిరెడ్డి నారాయణరెడ్డి ,రాజేశ్వరి దంపతులకు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి జన్మించగా తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కాదా వృత్తిరీత్యా నిజామాబాద్ లో ఉండగా నిజామాబాదులోనే ఒకటి నుండి 10వ తరగతి వరకు అక్కడే చదువుకున్నాడు ఇంటర్ డిగ్రీ జగిత్యాల లో డిగ్రీ ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో 1986 89 పూర్తి చేశారు .. 1990 93 అనంతరం వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో న్యాయవాద వృత్తి అభ్యసించాడు. 1993లో జగిత్యాలలో అడ్వకేటుగా ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. సేవాభావంతో గుల్లపేట గ్రామంలో స్కూల్లో విద్యార్థులకు అవసరమైన బుక్కులు పెన్నులు భూట్లు సాక్సులు, విద్యార్థులకు ఆటలు పోటీలు ముగ్గులు పోటీలు నిర్వహించి గిఫ్టులు అందజేసేవాడు హై స్కూల్ పిల్లలకు బ్యాగులు పుస్తకాలు స్పోర్ట్స్ కు సంబంధించిన వస్తువులు క్రీడా ప్రాంగణం ఏర్పాటు పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు అనేక సేవా కార్యక్రమములు చేశాడు. అంతేకాకుండా 1,50,000తో విద్యార్థులకు ఆట వస్తువులు కొనిచ్చాడు. అలాగే కరోనా సమయంలో కరోనా సోకిన వారికి ఆహారం అందజేయడంతో పాటు గణేష్ కాలనీ సభ్యులతో కలిసి వారి సహకారంతో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో పేషెంట్లకు యాచకులకు స్వీట్లు , ఆహారం అందజేశారు. కాగా మధుసూదన్ రెడ్డికి ఆరోగ్యం బాగో లేకపోవడంతో 2025 మే 1న హైదరాబాద్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోగా క్యాన్సర్ అని తేలింది ఎలాంటి భయాందోళనలు గురికాకుండా ధైర్యంతో ఉంటూ ప్లాస్టిక్ ను వాడవద్దని ఉపయోగించే వద్దని అందరికీ సలహాలు సూచనలు ఇస్తూ ప్లాస్టిక్ పై యుద్ధం ప్రారంభించాడు. ప్లాస్టిక్ ను నిషేధించాలని సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడవద్దని తీవ్రంగా ప్రచారం మొదలుపెట్టాడు. తను అనారోగ్యం పాలవుతున్న ఇతరులకు ప్లాస్టిక్ తో అనారోగ్యం పాలు కావద్దని, మూగజీవాలు అనారోగ్యం పాలు కావద్దని ప్లాస్టిక్తో ఎంత నష్టం జరుగుతుందోనని ప్రచారాలు మొదలుపెట్టాడు. ప్లాస్టిక్ వ్యర్థాలను దగ్ధం చేయడానికి సిద్ధమయ్యారు. ప్లాస్టిక్ తో వాతావరణ కాలుష్యం మనుషులకు మూగజీవాలకు ఊపిరితిత్తులు చెడిపోవడం అనారోగ్యం కావడం అంతా ప్లాస్టిక్ ఉపయోగంతోనే వస్తుందని పూర్తిగా నిషేధించాలని ప్రచారం చేస్తున్నాడు. అంతేకాకుండా పాఠశాలల్లో కాలేజీలలో బిఈడి కాలేజీలో మెడికల్ కాలేజీలలో ప్రచార నిర్వహిస్తూ పోస్ట్ కార్డు లో మ్యాటర్ తయారు చేసి విద్యార్థుల అడ్రస్సు నమోదు చేసి సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి చీఫ్ జస్టిస్ తో పాటు ఇండస్ట్రియల్ మినిస్టర్లకు పోస్ట్ కార్డులు పోస్టు ద్వారా పంపించి ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు.



## మున్సిపల్ నల్లా బిల్లుల డిజిటల్

# గందరగోళం..!

**– కట్టిన బిల్లుల బుక్స్ గల్లంతు..?!**

**ప్రజల్లో రేకెత్తిస్తున్న అనుమానాలు..!!**

**– అధికారుల నిర్లక్ష్యంతో మున్సిపల్ ఆదాయానికి లోటు**

**– కలెక్టర్ జోక్యం చేసుకోవాలని పట్టణ ప్రజల ఆకాంక్ష**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో నీటి (నల్లా) బిల్లుల వ్యవహారం రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. సాధారణంగా ప్రతీనెలకు ఒక్క బిల్లు జారీకావాల్సి ఉండగా, అనేక ఖాతాల్లో సంవత్సరాల కొద్దీ బకాయిలను ఒకేసారి చూపించడం ప్రజలను అయోమయానికి గురిచేస్తోంది.పట్టణ ప్రజల వేదన ఏమిటంటే.. 2016 నుంచే నల్లా బిల్లులను పూర్తిగా ఆన్లైన్‌లోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను పలుమార్లు కోరుతున్నప్పటికీ, ప్రతీసారి రేపుచూస్తాం.. త్వరలో చేస్తాం..” అనే హామీలకే పరిమితమవుతున్నారే తప్ప, అమలుమాత్రం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ కాలంలో పలువురు మున్సిపల్ కమిషనర్లు మారినా సమస్య యథాతథంగా కొనసాగుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అసలు సమస్య తీవ్రత ఇక్కడే స్పష్టమవుతోంది. వాస్తవానికి ఒకటి లేదా రెండు సంవత్సరాల బిల్లులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఆన్లైన్ రికార్డుల్లో మాత్రం 2018 నుంచి నేటి వరకు బకాయిలుగా చూపించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో బిల్లులపై నమ్మకం కోల్పోయిన పరిస్థితి నెలకొంది.ఇదిలా ఉండగా, ప్రజలు కట్టిన బిల్లులబుక్స్ మున్సిపాలిటీలో కనిపించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే చెల్లించిన రుసుములకు సంబంధించిన రికార్డులు అందుబాటులో లేకపోవడం వల్ల, ప్రజలు మళ్లీ చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిణామం మున్సిపల్ పరిపాలనలోని నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ విషయంపై మున్సిపల్ అధికారులను ప్రశ్నించగా, మీ వద్ద ఉన్న పాత బిల్లులను తీసుకురండి.. వాటిని ఆన్లైన్‌లో నమోదు చేస్తాం” అని సమాధానం ఇస్తున్నారు. అయితే ప్రజల వద్ద ఉన్న బిల్లులు మున్సిపల్ రికార్డుల్లో లేకపోవడం వల్ల, ఖాతాల సరైన వివరాలపై స్పష్టత లేకుండా పోతోంది. దీనివల్ల ఆన్లైన్ ప్రక్రియ మరింత ఆలస్యం అవుతోంది.మరోవైపు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అనేక సేవలు డిజిటల్ రూపంలో వేగంగా అమలవుతున్నప్పటికీ, మున్సిపాలిటీలో మాత్రం పాత విధానాలే కొనసాగడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. డిజిటలైజేషన్ పేరుతో ప్రకటనలు ఉన్నప్పటికీ, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం అందడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది.అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆన్‌లైన్ ప్రక్రియ ఆలస్యం అవుతుండడంతో మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం కూడా తగ్గిపోతున్నట్లు సమాచారం. బిల్లింగ్ వ్యవస్థను పూర్తిగా సక్రమంగా ఆన్లైన్‌లో అమలు చేస్తే, మున్సిపాలిటీ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**– 30వార్డుల్లో 8,250నల్లాలు.. ప్రజలకు షాక్..:**

మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డుల్లో సుమారు 8,250 నల్లాలు ఉన్నట్లు సమాచారం. వీటిలో చాలామంది ఇప్పటికే బిల్లులు చెల్లించారు. ఇకపై వచ్చే బిల్లులను ఆన్లైన్ ద్వారా చెల్లించుకుంటామని కూడా అధికారులు వద్ద తెలిపారు. అయితే, ఇటీవల తమ ఖాతాలను ఆన్లైన్‌లో పరిశీలించగా వేలరూపాయల పెండింగ్ చూపించడంతో వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు."ఇటీవలే మొత్తం బిల్లు చెల్లించాం మరి ఈ పెండింగ్ ఎక్కడి నుంచి వచ్చింది?” అంటూ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ప్రశ్నిస్తున్నారు. బిల్లు చెల్లించినప్పటికీ ఎందుకు పెండింగ్‌గా చూపుతున్నారనే ప్రశ్నకు అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం లేకపోవడం గమనార్హం.ఈ నేపథ్యంలో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జోక్యం చేసుకుని నల్లా బిల్లుల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, పారదర్శకమైన ఆన్లైన్ బిల్లింగ్ వ్యవస్థను పునఃప్రారంభించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని పట్టణప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## మిషన్ భగీరథ లీకేజీగుంతలోపడి చిన్నారి దుర్మరణం

**- న్యాయం చేయాలంటూ రహదారిపై రాస్తారోకో**

*బచ్చన్నపేట, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :*

అభం శుభం తెలియని నాలుగేళ్ల చిన్నారి మిషన్‌భగీరథ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి బలైపోయింది. పైపులకోసం తీసిన గుంత రోజుల తరబడి పూడ్చకపోవడంతో ఆ చిన్నారి పాలిట శాపంగామారింది. ఈ విషాద సంఘటన గురువారం మండలంలోని ఆలీంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ఎలికట్టె శ్రీనివాస్ - కవిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు దక్షిత(5), మోక్షిత (4) పెద్ద కుమార్తె ఒకటో తరగతి చదువుతుండగా, చిన్న కుమార్తె గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి వెల్తుంది. కవిత గ్రామంలో అంగన్వాడీ ఆయాగా పని చేస్తుంది. ఇద్దరు కుమార్తెలను పాఠశాల గేటువక్కన నిలబెట్టి అంగన్వాడీ కేంద్రంకు పోయింది. గేటు ప్రక్కనే మిషన్‌భగీరథ పైపులైన్ కోసం తీసిన గుంతలో మోక్షిత పడిపోయింది. వెంటనే పెద్ద కుమార్తె దక్షిత తన తల్లివద్దకు వెళ్లి విషయం చెప్పడంతో ఆమె పరుగెత్తుకుని వచ్చి గుంతలో దూకి చిన్నారిని బయటకు తీసింది. అప్పటికే మోక్షిత పరిస్థితి విషమించింది. జనగామ ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అప్పటికే చిన్నారి మరణించిందని వైద్యులు తెలిపారు. వెంటనే చిన్నారి మృతదేహం తీసుకుని వచ్చి జనగామ-సిద్దిపేట జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. మిషన్‌భగీరథ అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగానే చిన్నారి మరణించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. 20రోజుల కింద తీసిన గుంతను పూడ్చక పోవడంవల్లే ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు.



చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ రాస్తారోకో విరమించేది లేదని, మండుటెండలో సైతం టెంటేసి రాస్తారోకో నిర్వహించారు. ఘటన స్థలానికి ఎస్ఐ శ్రీకాంత్ వచ్చి ఎంత నచ్చచెప్పినా వినక పోవడంతో నర్మెట సీఐ అబ్బయ్య వచ్చి మిషన్భగీరథ కాంట్రాక్టర్లను పిలిపించి న్యాయం చేస్తామని నచ్చ చెప్పడంతో రాస్తారోకో విరమించారు. కాగా, చిన్నారి ఆకాలమరణం పట్ల గ్రామంలో తీవ్రవిషాదం అలుముకుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, తదితర పార్టీల నేతలు, గ్రామ సర్పంచ్ పాకాల నాగలక్ష్మీ, మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎండీ.మసూద్, మిషన్‌భగీరథ అధికారులు, కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పాఠశాల ఎదుట ప్రమాదకరంగా ఉందని, పనులు పూర్తి చేయాలని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిత్యం వారికి చెబుతున్నా పట్టించుకోలేదని వెల్లడించారు.

**- అంగన్వాడీ యూనియన్ నేతల పరామర్శ..:**

అంగన్వాడీ ఆయా కవిత చిన్న కుమార్తె మరణ వార్త తెలుసుకున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కొమ్మల ఎల్లమ్మ, జిల్లా నాయకురాలు సంకోజు రజిత, మండలఅధ్యక్షురాలు గణపురం కవిత, బచ్చన్నపేట సెక్టార్కు సంబంధించిన టీచర్లు, ఆయాలు కవిత కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నారి మోక్షిత మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో పలు గ్రామాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## అబద్ధపు ప్రచారాలతో రిటైర్డ్ ఉద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

**కందుకూరి దేవదాసు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు**

*ఏప్రిల్ 30, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ :*

అబద్ధపు ప్రచారాలతో రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తుందని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుకూరి దేవదాస్ అన్నారు. గురువారం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాధిత పెన్షనర్లు టి.రఘువీర్ అధ్యక్షతన హనుమకొండలోని ఏకశిలా పార్కులో సమావేశమైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి దేవదాసు మాట్లాడుతూ మార్చి 2024 నుండి మార్చి 2026 వరకు రిటైర్డ్ అయిన రిటైర్డ్ ఉద్యోగులకు ఏప్రిల్ నెలలో ప్రభుత్వము పెండింగ్ బకాయిల కింద 1000 కోట్లు విడుదల చేశామని, ఆ 1000 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించామని ఒక గ్లోబల్ ప్రచారాన్ని ప్రభుత్వము చేసుకుంటున్నది. ప్రభుత్వము నిన్న వెయ్యి కోట్లు రిటైర్డ్ ఉద్యోగుల జిపిఎఫ్ అక్టోబర్ 2025 వరకు జిపిఎఫ్ చెక్కు అయినవారికి చెల్లించామని ఒక అసత్య ప్రచారాన్ని అన్ని ప్రధాన పేపర్లలో మరియు మీడియా సంస్థలలో ప్రచారం చేసుకుంటున్నది. అది అవాస్తవం, అబద్ధం. అబద్ధపు ప్రచారాలతో రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తున్నదని, ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి దేవదాసు అన్నారు. 1000 కోట్లు ఎవరెవరికి చెల్లించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1000 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించామని చెప్పుకుంటున్నది. ఈ విధంగా ప్రభుత్వము అబద్దాలతో కాలం వెళ్లవచ్చుతున్నది దానికి కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ప్రచారం చేస్తున్నారు. నీతి, నిజాయితీ గల సంఘ నాయకులు ఎవరు కూడా ఆ విధంగా ప్రచారం చేయరు. దీనిని మార్చి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు రిటైర్డ్ అయి అక్టోబర్ 2025 వరకు జిపిఎఫ్ చెక్కు సబ్మిట్ చేసిన వారికి ఇంతవరకు వారి బ్యాంక్ అకౌంట్ లో జిపిఎఫ్ జమ కాని వారు ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన బాధ్యత మనపై ఉన్నది. జిపిఎఫ్ ప్రతి ఉద్యోగి తన బేసిక్ పే లో ఆరు శాతం చొప్పున ప్రతినెల పొదుపు చేసుకుంటారు. అలాంటి మేము దాచుకున్న మా యొక్క జిపిఎఫ్ నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించి రెండు సంవత్సరాలైనా చెల్లించకపోవడం దారుణమని అన్నారు. వివిధ జిల్లాలలో 2025 ఫిబ్రవరి నుండి అక్టోబర్ 2025 వరకు జిపిఎఫ్ చెక్ సబ్మిట్ చేసిన వారికి చాలామందికి జిపిఎఫ్ అమౌంటు వారి అకౌంట్లో జమ కాలేదు. ఇలా చాలామంది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. కానీ ప్రభుత్వం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను, ఛానల్ వాళ్ళను ఉపయోగించుకొని 1000 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించామని తప్పుడు సమాచారాన్ని గ్లోబల్ లెవెల్లో ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిలో రిటైర్డ్ ఉద్యోగులకు జిపిఎఫ్ డబ్బులు చెల్లించామని ప్రచారం చేస్తోందన్నారు. ..ఇప్పటికైనా ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులపట్ల మానవతా దృక్పథంతో మాకు న్యాయంగా రావలసిన రిటైర్మెంట్ బకాయిలన్నింటినీ ఏక మొత్తంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాధిత పెన్షనర్లు టి.రఘువీర్,పి. సాల్మన్, పిట్ట సాంబయ్య, ఆర్. చంద్రమౌళి, కె.కనకతార, సదా మోహన్,బి. బాబు,ఎ.ఆర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుదాస్, స్వామి తదితరులు 20 మంది పాల్గొన్నారు.



## జిల్లాలో సరిపడా ఇంధన నిల్వలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

*జనగామ టౌన్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :*

జిల్లాలోని అన్ని పెట్రోల్, డీజిల్ బంకులవద్ద సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా స్పష్టం చేశారు.గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెట్రోల్ బంకుల్లో ఇండెంట్ విధానం, ఇంధన విక్రయాల వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి, పలు సూచనలు చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంధనకొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఆయిల్ కంపెనీల ద్వారా నిరంతరం సరఫరా జరుగుతోందని, బంకులవద్ద నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు.పెట్రోల్, డీజిల్ సరఫరాలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, కూపన్ల వినియోగాన్ని అమలు చేయాలని, ముఖ్యంగా రైతులకు అందించే 25లీటర్ల ఇంధన పరిమితి విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని తెలిపారు.స్టాక్ వివరాలు, రికార్డులు సరైన విధంగా నిర్వహించాలని, అన్నిపెట్రోల్ బంకులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలో ఇంధన సరఫరా వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అదే విధంగా పెట్రోల్ బంకుల వద్ద క్యాన్లలో ఇంధనం ఇవ్వకూడదన్నారు. దీనిని ప్రతీబంకు నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు.జిల్లా పౌరులకు విజ్ఞప్తి చేస్తూ.. అవసరమైన మేరకు మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని, అనవసరంగా నిల్వ చేయకుండా సహకరించాలని కోరారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డీఏఓ అంబికాసోనీ, విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్, డీఎం సీఎస్ హాథీరామ్, ఆర్టీఓ శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి విక్రమ్, తూనికలు, కొలతల శాఖ అధికారి ఝాన్సీ, ఇతర సంబంధిత అధికారులు, పెట్రోలియం డిస్ట్రిబ్యూటర్లు, పాల్గొన్నారు.



## మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభపట్ల ఘనసన్మానం

*జనగామ టౌన్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త) :*

జనగామ మండలం చౌడారంగ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరోసారి విద్యారంగంలో తన ప్రత్యేకతను చాటుకుంది. పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల అధ్యాపకబృందం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఘనంగా అభినందించింది. ఈ సందర్భంగా 600మార్కులకు గాను 500కు పైగా మార్కులు సాధించిన 15మంది విద్యార్థులను సన్మానించి వారి ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులకృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఈ విజయానికి కారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విజయంపై గర్వంగా ఉందని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు అందరూ కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. తెలంగాణ మోడల్ స్కూల్ సాధించిన ఈ విజయాలు ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాయి.





# కాటారం వార్త

# పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రైతులు మద్దతు ధర పొందాలని నాయకుల పిలుపు**

కాటారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



రైతులంతా ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య, రేగులగూడెం సర్పంచ్ పాగే ఆమని సురేష్ అన్నారు. గురువారం కాటారం మండలంలోని పాక్స్ గారెపల్లి (కె) పరిధిలో రేగులగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా రైతుల ఉద్దేశ్యంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర రైతాంగ సంక్షేమం, అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్నారని దండు రమేష్ పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీతో పాటు సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా, సబ్సిడీ యంత్రాల పంపిణీలతో రైతును రాజు చేయాలనే ప్రధాన సంకల్పంతో ప్రజాపాలన ప్రభుత్వం కొనసాగుతోందని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పిల్లమరి రమేష్, పాక్స్ ప్రత్యేక అధికారి రాజు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ, డీసీసీ జనరల్ సెక్రెటరీ కుంభ స్వప్న రెడ్డి, అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, నాయకులు కామీడీ వెంకటరెడ్డి, బుచ్చయ్య, తూటి నారాయణ, నారాయణ, ఏవో పూర్ణిమ, పాక్స్ సీఈఓ ఎడ్ల సతీష్, ఏఈఓ అస్మా, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## లెంకలగడ్డలో రోడ్డు ప్రమాదం

**అటవీ బీట్ అధికారికి తీవ్ర గాయాలు**

పలిమెల, ఏప్రిల్ 30, ప్రభాత వార్త :



భూపాలపల్లి రేంజ్‌కు చెందిన ఇద్దరు అటవీ బీట్ అధికారులు విధి నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన పలిమెల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బైరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (34), వేముల శ్రీకాంత్ (32) ఇద్దరు అటవీ బీట్ అధికారులు ద్విచక్ర వాహనంపై సర్వే నిమిత్తం ముకునూర్ అటవీ ప్రాంతానికి వెళ్తుండగా, లెంకలగడ్డ గ్రామంలోని చర్చి మూలమలుపు వద్ద ప్రమాదం జరిగింది. పలిమెల వైపు నుంచి పశువులతో వస్తున్న గి28గి0727 నంబర్ గల బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న చంద్రశేఖర్ తీవ్రంగా గాయపడగా, వెనుక కూర్చున్న శ్రీకాంత్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని వెంటనే అంబులెన్స్ ద్వారా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చంద్రశేఖర్ తలకి కాలుకి తీవ్రంగా గాయలవ్వగా మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎం జి ఎం కి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. కేసు నమోదు – వాహనం సీజ్.....ఈ ఘటనపై బీట్ అధికారి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనాన్ని పోలీసులు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి, అజాగ్రత్తగా నడిపిన జంగాలపల్లి గ్రామానికి చెందిన బోలెరో డ్రైవర్ కనకం మహేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పలిమెల ఎస్సై జె. రమేష్ తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థిని సన్మానించిన ఢిల్లీ రాజు

మల్హర్ రావు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండలంలోని అన్సాన్ పల్లి గ్రామానికి చెందిన నానుమాల ఆర్చిత బుధవారం వెలువడిన ఎస్ఎస్ సి పరీక్షా ఫలితాల్లో 531 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. వరంగల్ జిల్లా పాకాలకొత్తగూడ మహాత్మ జ్యోతీరావు పులే గురుకుల పాఠశాలలో చదివి 600 గాను 531 మార్కులు సాధించారు. పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఆర్చిత ను అన్ సాన్ పల్లి గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు ఢిల్లీ రాజు బృందం శాలువాతో సన్మానం చేసి స్వీట్లు తినిపించి అభినందించారు. అనంతరం విద్యార్థినికి ఆక్స్ఫోర్డ్ డిక్షనరీ అందించారు. ఈ సందర్భంగా ఢిల్లీ రాజు మాట్లాడుతూ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోని తల్లిదండ్రులకు కృతజ్ఞతగా ఉండాలని పై చదువుల నిమిత్తం ఎల్లప్పుడూ మా బృందం సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## ఇస్కాన్ మందిరంలో నరసింహ జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలం నేరెళ్ళ గ్రామంలోని ఇస్కాన్ జగన్నాథ మందిరంలో శ్రీ నరసింహ స్వామి జయంతి ఆవిర్భావ దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. హరినామ సంకీర్తనతో వేడుకలు ప్రారంభమై శ్రీ నరసింహ స్వామి యజ్ఞం శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరికథ హైదరాబాద్ ఇస్కాన్ అత్తాపూర్ ఆలయం అధ్యక్షుడు సచినందన్ హరి ప్రభు నరసింహ ఆవిర్భావం అవతరణ హిరణ్యకశిపుని చంపడం, భక్తులను కాపాడడం భగవద్గీత గురించి ప్రవచనం భక్తులకు తెలియచేశారు. అనంతరం భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇస్కాన్ మేనేజర్ శ్రీ ప్రాణనాథ్ అచ్యుత దాస్, రాధా గోపేశ్వరి దాస్, బలరామ్ ప్రభు, భక్త కన్న ప్రభు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఉన్నత లక్ష్యాలు సాధించి తల్లిదండ్రులకు పేరు తేవాలి

**వల్లెం కుంట సర్పంచ్ బొమ్మ రజిత,**

**ఉప సర్పంచ్ స్వప్న విద్యార్థులకు సన్మానం**

మల్హర్ రావు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండలంలోని వల్లెం కుంట గ్రామపంచాయతీ పరిధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను గ్రామ సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కటకం స్వప్న నరేష్ మరియు పాలకవర్గ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు డిక్షనరీలు బహుమతిగా అందించి అభినందించారు. ఎస్ఎస్ సి ఫలితాలలో 100!! ఉత్తీర్ణతకు కృషిచేసిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తంగేళ్ల సుదర్శనం మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత లక్ష్యంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయితే తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం అభినందనీయమని ఇదే స్ఫూర్తితో విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువుల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన ఆణిముత్యం

**మండల టాపర్ గా మేనం ప్రణవి**

**సన్మానించిన సర్పంచ్, ఉప సర్పంచ్**

మల్హర్ రావు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. తాడిచర్ల గ్రామానికి చెందిన మేనం ప్రణవి 564 మార్కులు సాధించి మండల్ టాపర్ గా నిలిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేనం ప్రణవి ని గ్రామ సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ శాలువా తో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రైవేటుకు పాఠశాలలకు దీటుగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయుల ను అభినందించారు. మేనం సత్యనారాయణ, మేనం రాకేష్, పడదల లింగారావు, కొత్తగొల్ల రాజయ్య పలువురు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించిన రెండు మంది సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం భూపాలపల్లి హెడ్క్వార్టర్స్‌లో ఏఆర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అల్లం వేణుగోపాల్ , జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బందెల కిష్టయ్య పదవీ విరమణ పొందారు. వీరిద్దరూ పోలీస్ శాఖలో 36 సంవత్సరాల పాటు నిబద్ధత, క్రమశిక్షణతో అందించిన సేవలు ప్రశంసనీయమైనవి .అధికారుల సన్మానంతో సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ వేణుగోపాల్ కి, కిష్టయ్యకి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. వారి సేవలు శాఖకు ఆదర్శప్రాయమని, ప్రశంసించారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ రత్నం, ఎం.టి.ఓ ఆర్.ఐ పూర్ణచందర్, వెల్ఫేర్ ఆర్.ఐ సంతోష్ కుమార్, డిపిఓ ఏఓ ఫర్హానా, కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి

టేకుమట్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సంగీ సుజాత వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపారు. సంఘీ సుజాత రోజువారి కూలి పనిలో నిమిత్తం గురువారం మొక్కజొన్న చేనులో కంకులు తీయనికి వెళ్లి పని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చింది. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో అస్వస్థకు గురి కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతురాలికి ఇద్దరు కుమారులు సందీప్, ఆదిత్య, భర్త రామస్వామి లు ఉన్నారు. సంగి సుజాత మరణంతో దుబ్యాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా సంఘీ సుజాత మృతి విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, దుబ్యా ల మాజీ సర్పంచ్ బిళ్ళ కంటి ఉమేందర్రావు మృతురాలి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వడదెబ్బతో మృతిచెందిన సుజాత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి కోరారు.

# నెక్కొండ మార్కెట్‌లో అరాచకం

**-చైర్మన్ ఆదేశం ఉంటేనే కొనుగోలు.. లేదంటే బంద్!**

**-మౌఖిక ఆదేశాలతో మార్కెట్ నడిపిస్తున్న చైర్మన్**

**-కాంటాల బంద్‌పై రైతుల ఆగ్రహం, అమీన్‌పేటలో ధర్నా**

**-ఏఎస్పై రవి రావడంతో పరిస్థితి సానుకూలంగా మారింది**

**-రైతులకు కనీస సౌకర్యాలు కల్పించని మార్కెట్ అధికారులు**

నెక్కొండ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త







నెక్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ రైతులకు రక్షణ కల్పించాల్సిన స్థలం కాకుండా బాధల బాటగా మారింది. మార్కెట్ చైర్మన్ మౌఖిక ఆదేశాలతో కొనుగోళ్లు జరగాలా వద్దా అనేది నిర్ణయించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. గేట్లు మూసివేసి కొనుగోళ్లు నిలిపివేయడం, కాంటాలను ఇష్టారాజ్యంగా నిర్వహించడం రైతులపై అన్యాయానికి నిదర్శనంగా మారింది. అంచనాలకు మించి పండించిన మక్కతో రైతులు యార్డ్‌లకు చేరుకుంటే, రోజులు తరబడి క్యూలలో నిలబడి వేచి ఉండాల్సిన దుస్థితి. ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలు చెప్పడంతో ప్రభుత్వ కొనుగోళ్లపై ఆశలు పెట్టుకున్న రైతులకు అక్కడ కూడా నిరాశే మిగిలింది.

**-పట్టించుకోని అధికారులు రైతుల ఆవేదనకు అడ్డుకట్టే లేదు**

20 రోజుల నుంచి నెల రోజులు యార్డ్‌లలోనే పడిగాపులు కాస్తున్నా, అధికారుల్లో కనీస స్పందన లేదు. గోనె సంచులు లేవు, టోకెన్లు లేవు, సమన్వయం లేదుఇది మార్కెట్ పరిస్థితి. రికార్డుల్లో మాత్రం వందలాది మందికి సంచులు ఇచ్చినట్లు చూపించడం మరో పెద్ద వివాదంగా మారింది.

**-అధికార పార్టీకి మాత్రమే సేవలు?**

అధికార పార్టీకి చెందిన రైతులకు మాత్రం గంటల వ్యవధిలో గోనె సంచులు అందుతుండగా, సామాన్య రైతులు కష్టాల్లో మగ్గుతున్నారు. పలుకుబడి ఉన్నవారికి ఇంటికే బస్తాలు, లారీలు పంపించడం జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అడిగితే దాడులా?**

తమ హక్కు అడిగిన రైతులపై సిబ్బంది దాడులకు దిగడం పరిస్థితి ఎంత దిగజారిందో చూపుతోంది. ఇటీవల జరిగిన దాడి ఘటన మార్కెట్‌లో ఉద్రిక్తతను మరింత పెంచింది. సిబ్బందికి చైర్మన్ మద్దతు ఉందన్న భావన రైతుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తోంది.

**-ఇంకెంతకాలం ఈ నిర్లక్ష్యం?**

రైతుల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు కళ్లుమూసుకోవడం బాధాకరం. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకొని, కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నెక్కొండ,ఏప్రిల్ 30,ప్రభాతవార్త



నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు.గురువారం నెక్కొండ మండలం బోల్లికొండ గ్రామ ఉప సర్పంచ్ విజేందర్ మంజుల గార్ల కుమార్తె మరియు బానోత్ రాజేందర్ లలిత గార్ల కుమార్తెల వివాహానికి హాజరై నూతన వధువువరులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ సర్పంచ్ బొల్లెబోయిన విరస్వామి,గ్రామ సర్పంచ్ మాలోతు అరుణ యాకు,పార్టీ అధ్యక్షులు రాంచంద్రు,మాజీ ఎంపీటీసీ సుగ్రీవ్,నాయకులు హుస్సేన్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో దత్తతపై అవగాహన

నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

చైల్డ్ సేఫ్టీ వీక్‌లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో దత్తత, ఫాస్టర్ కేర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మాట్లాడారు.చట్ట విరుద్ధ దత్తతలు, బాలల అమ్మకం వంటి ఘటనలను అరికట్టేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇటువంటి ఘటనలు ఎవరైనా గమనించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. దత్తతను తప్పనిసరిగా చట్టబద్ధ మార్గంలోనే చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, డీఎం హెచ్ఓ సాంబాశివరావు, డీడబ్ల్యూఓ రాజమణి, ఆర్‌డీఓ ఉమారాణి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డీసీపీఓ ఉమా, ఏహెచ్‌టీయూ ఇన్స్పెక్టర్ శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.




## దుగ్గొండికి డిప్యూటి తహసీల్దార్‌ను నియమించాలి

దుగ్గొండి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

దుగ్గొండి మండలానికి డిప్యూటి తహసీల్దార్‌ను వెంటనే నియమించాలని మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇక్కడ పనిచేసిన డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి బదిలి అయి 25వ రోజున రిలీవ్ కావడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మరోక అధికారి అపాయింట్ కాలేదన్నారు. మండల ప్రజలు, విద్యార్థులు పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు పై చదువుల కోసం, న్యూ అడ్మీషన్ కోసం నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుం దన్నారు. కులం, నివాసం, ఆదాయం దానికి తప్పనిసరిగా సర్టిఫికెట్ ప్రామాణికమని ప్రభుత్వమే చెబుతుందని, కులం, నివాసం, ఆదాయం ఇంకా పలు సర్టిఫికెట్ల కోసం వచ్చే వారిని ఇబ్బందులు పెట్టకుండా ఎంఆర్వో ద్వారా సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. తక్షణమే డిప్యూటి తహసీల్దార్‌ను నియమించి మండల ప్రజలను ఆదుకోవాలన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకాన్ని రైతులు తగ్గించాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

రైతులు వ్యవసాయ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని శాస్త్రవేత్తలు డా.వై.ప్రశాంత్ అన్నారు. గురువారం మండలంలోని లింగాపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించడంతో పాటు సస్యరక్షణ పద్దతులను పాటించాలన్నారు. సూక్ష్మజీవ శాస్త్ర విభాగం శాస్త్రవేత్త కే. మానస సంఏనరదీయ వ్యవసాయ ప్రాముఖ్యతను, అందులో జీవన ఎరువుల వాడకం ఉపయోగించే విధానం వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల వ్యవసాయాధికారి సీహెచ్ గోపాల్‌రెడ్డి, ఏఈవో శశికుమార్, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థినీలు ఎస్.కావేరి, పీ.సాహితి తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

దుగ్గొండి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని శాస్త్రవేత్త డా.వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో గురువారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తక్కువ మోతాదులో వాడాలన్నారు. ప్రకృతిలో లభించే ఆకుకశాయాలతో పంటలపై పిచికారి చేస్తే మేలైన పంటలు వస్తాయన్నారు. భూమి పైన పచ్చిరొట్టె ఎరువులు వేసుకుంటే భూసారం పెంపొందుతుందన్నారు. శాస్త్రవేత్త మాధవి, ఏవో శ్యామ్, ఏఈవో భారతి, కీర్తి పాల్గొన్నారు.

# గుడిసె వాసుల సమస్యలన పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయాలి

నర్సంపేట,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

గుడిసె వాసుల సమస్యలన పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ దళిత బలహీన వర్గాల పోరాట సమితి అన్నారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని అంబేడ్కర్ నగరగరీబ్ బస్తిలో గురువారం మహాజన సోషలిస్ట్ పార్టీ దళిత బలహీన వర్గాల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజా ధర్మ యుద్ధ మహాసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా తడుగులవిజయ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి నిర్వహించగా ముఖ్యఅతిథిగా దళిత రత్న అవార్డు గ్రహీత కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి ప్రతినిధి పతినిఎంఎస్పి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అందే రవి మాదిగ,డిపిడిపిఎస్ జాతీయ



అధ్యక్షులు సమావేశ ఉద్దేశించి మాట్లాడుతూ మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్‌పి డిబిడిపిఎస్ దళిత బలహీన వర్గాల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో 813 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరవ సంవత్సరంలో అడుగు వేయడం జరుగుతుందన్నారు.అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తికి ప్రజాశక్తి యోధుడు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అండదండలతో ముందుకు కొనసాగుతున్నామని, నిలువ నీడలేని గుడిసె వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆశిస్తూ విజ్ఞప్తి గరీబ్ బస్తీలో ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు,అగ్రకుల నిరుపేద ప్రజల నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 813 ప్రభుత్వ భూమిలో 2001 ఏప్రిల్ 30న గుడిసెలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.గుడిసెలకు కరెంటు ఇంటి నెంబర్లు రోడ్డు సౌకర్యం నీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు డిపిటిపిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జలగం రమేష్ గుంపుల మాలతిలత, ఆశాభాని ,ఉప్పన్న సాంబయ్య, యాకయ్య, సుమలత ఆరోగ్యము, సుధా, సంత, ప్రమీల, యాకూబ్,రత్నం, కుమారస్వామి, రవి, రాములు, రామకృష్ణ,రజిత, కౌసల్య,స్వరూప, సోమమ్మ, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో నాయకత్వ వికాసానికి బాలల గ్రామ సభలు

**జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత.**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** పిల్లల్లో సమస్యలపై అవగాహన పెంపుతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా బాలల గ్రామ సభలు నిర్వహించినట్లు జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రత్యేక కార్యాచరణ)లో భాగంగా, బాలల సంక్షేమ వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ పర్యవేక్షణలో సభలు నిర్వహించబడ్డాయి. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్, మహిళా సాధికారత కేంద్రం, సఖి తదితర విభాగాల సిబ్బంది పంచాయతీరాజ్ శాఖ సహకారంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. బాలల గ్రామ సభల ద్వారా పిల్లలకు తమ సమస్యలను నిర్భయంగా వ్యక్తం చేసే అవకాశం లభిస్తుందని, అలాగే నిర్ణయాలలో భాగస్వామ్యం పెరుగుతుందని అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ శాఖ సమన్వయంతో జరిగిన ఈ సభల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 132 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఈ బాలల గ్రామ సభల్లో బాలబాలికలు, ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు తెలిపారు.

# వెంకటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న పసర ఎస్సైలు

**దేశ సేవలో 40ఏళ్ల బిఎస్ఎఫ్ లో ఇన్స్పెక్టర్గా పదవి విరమణ**

**స్వగ్రామంలో ప్రజల మధ్యన విరమణ వేడుకలు**

**పసర ఎస్ఐ తాజుద్దీన్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో అప్పటి సివిక్స్ అధ్యాపకుడు నరసయ్య దేశ భద్రతకు జవాన్లు చేస్తున్నటు వంటి త్యాగాలను క్లాసులో చెప్పడంతో,స్ఫూర్తిగా తీసుకున్న నిడుమూలు వెంకటేశ్వరరావు డిగ్రీ చదువుతూ బిఎస్ఎఫ్ రిక్రూట్మెంట్ లోకి వెళ్లి దేశ సేవకు వెళ్లారు. 40 ఏళ్ల పాటు దేశ సరిహద్దుల్లో ఎన్నో కష్టాలు నష్టాలు ఓర్చుకుంటూ దేశ రక్షణలో దీర్ఘకాలం పనిచేసిన వెంకటేశ్వరరావు సేవలు చాలా గొప్పగాని పస్రా ఎస్సై తాజుద్దీన్ అన్నారు. గోవిందరావుపేట మండలం కోటగడ్డ గ్రామంలో గొల్యాల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో తాజుద్దీన్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోని క్రమశిక్షణ దేశభక్తి పట్ల అంకితభావం పెంపొందించుకోవాలని సూచించారు. సరిహద్దుల్లో జవాన్లు ప్రాణాలకు తెగించి దేశ రక్షణ కు సేవలందిస్తుండడం వల్లనే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని అన్నారు. దేశానికి సేవచేసే భాగ్యం కొంతమందికి మాత్రమే కలుగుతుంది అలా కోటగడ్డ గ్రామం నుంచి ఆ మహాభాగ్యం వెంకటేశ్వరరావు దక్కిందన్నారు. వెంకటేశ్వరరావు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని అలాగే జన్మనిచ్చినటు వంటి ఊరు కోసం తన వంతు సహకారాన్ని అందించి ప్రజలతో మమేకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పసర ట్రైని ఎస్సై ఆంజనేయులు,కోటగడ్డ గ్రామ సర్పంచ్ లిల్లీ, ఉపసర్పంచ్ నిడుమోలు శ్రీనివాస్, వార్డు సభ్యులు ఏనుగు శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచి పద్మ మాజీ వార్డు సభ్యురాలు గడ్డం ఉపేంద్ర, గోవిందరావుపేట మండలం మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మువ్వా రామారావు, పస్రా హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాట్రగడ్డ సతీష్ కుమార్ క్రాంతి కుమార్ గ్రామస్తులు ఇదినూరు వెంకట పాపిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, కొమరపాలెం ధర్మారావు, నిడుమోలు సాంబయ్య, వేముల మాడ సాంబశివరావు, వేములవాడ రంగారావు రామారావు, గోల్యాల సమ్మిరెడ్డి తుమ్మల కృష్ణారెడ్డి,కొమరపాలెం సమేశ్వరరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మట్ట పాపిరెడ్డి, మట్ట సోమిరెడ్డి, కుంచాల తిరుపతిరెడ్డి, బైరి కొండల్ రెడ్డి, బండ బుచ్చిరెడ్డి, తుమ్మల సుధాకర్ రెడ్డి, దాసరి సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు గీతాంజలి దంపతులను గ్రామస్తులు స్నేహితులు ఘనంగా సన్మానించారు.

# టియూడబ్ల్యూజే (ఐజేయూ ) యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి

**మే 15న ములుగులో ఐజేయు యూనియన్ మహాసభ నిర్వహణ.**

**మహాసభను విజయవంతం చేయాలని పిలుపు**

**ఐ.జే.యు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెళ్లి మధు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** టి యు డబ్ల్యూ జే (ఐ జే యూ ) యూనియన్ బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని, ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెళ్లి మధు పిలుపునిచ్చారు. గురువారం గోవిందరావుపేట మండలం బస్సాపూర్ సమీపంలోని విరించి రిసార్ట్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్, కార్యదర్శి చిదురాల వాసుదేవ్ ల అధ్యక్షతన యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెళ్లి మధు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి మండలంలో ఐజేయూ సంఘం సభ్యుల సంఖ్య ఎక్కువ మొత్తంలో ఉండే విధంగా నాయకులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. యూనియన్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే ములుగు జిల్లా ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. సంఘం సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా యూనియన్ రాష్ట్ర నాయకత్వం నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. మే 15న ములుగు జిల్లా కేంద్రంలో ఐజేయు మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్థానిక నాయకత్వానికి ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి సంఘం సభ్యులను అధిక సంఖ్యలో తరలించి మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇట్టి మహాసభ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర నాయకత్వం తో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్ హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఐజయు నాయకత్వం కలిసికట్టుగా మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలు అంశాలపై ఆయన స్థానిక యూనియన్ నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో ఐజేయు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలగందుల కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భేతి సతీష్ యాదవ్,గంపల శివ,సంయుక్త కార్యదర్శి చుంచు రమేష్. గూగుల మోడీ,హరికృష్ణ, కోశాధికారి బైకానీ నటరాజ్. దాడుల వ్యతిరేక కన్వీనర్ జాలిగం శ్రీనివాస్,చిన్న పత్రికల ప్రధాన కార్యదర్శి ఎనుగందుల శంకర్,జింకల ప్రభాకర్,గోల్కొండ రాజు,ముంద్రాతి ప్రతాప్,కుదురుపాక ప్రవీణ్, అశోక్.పతంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# ములుగు వార్త

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**




పదవతరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుమామిడిశెట్టి.కోటి ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ పదవతరగతి ఫలితాలలో జెడ్ పి హెచ్ ఎస్వెంకటాపూర్ మండల విద్యార్థినులు జె అంజలి560 ఎం. జయశ్రీ 556 ఆర్ శ్రీజ 553 అత్యుత్తమ ప్రతిభ తో ప్రభంజనం సృష్టించారని మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టారని కొనియాడారు. వారితో పాటు గొప్ప మార్కులు సాధించిన విద్యార్థి నులకు కూడా అందరికీ సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రామప్ప ట్రస్ట్ బోర్డు చైర్మన్మిల్కూరి. ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులుపిట్ట.విజయ్ బాబు,,పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాధిక, పాఠశాల ఉపాధ్యాయులు జనగాం బాబురావు, ప్రవీణ్, శ్రీధర్,సురేష్ మరియు తదితరలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**



జీడి మల్లంపల్లి మండలంలోని మమ్మద్ గౌస్‌పల్లి, కటాక్షపూర్ గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న సుమారు 350 మంది కూలీలకు పాలెపు కృష్ణ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పనులలో పాల్గొంటున్న కూలీలకు వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో కూలీలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, వారికి కొంత ఉపశమనం కలిగించేందుకు ఈ మజ్జిగ ప్యాకెట్లను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కూలీలకు తాత్కాలిక ఉపశమనం కలిగిందని స్థానికులు పేర్కొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించి నటువంటి 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం లక్ష్మీదేవి పేటలో డ్రగ్స్ నియంత్రణ, శిశు సంక్షేమం పై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు. ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెంకటాపూర్ పోలీసులు, ములుగు భరోసా సెంటర్ అధికారులు, శిశు సంక్షేమ శాఖ, లు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, ఫోక్స్ చట్టం, మాదక ద్రవ్యాల నిర్మూలన, కోసం అవగాహన కల్పించినట్లు ఎస్సై పేర్కొన్నారు. వాటి వల్ల జరిగే నష్టాలను వివరించినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, ఉపసర్పంచ్ కొండ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, పోలీసులు, గ్రామస్తులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మృత్యుకుహరాన్ని తలపిస్తున్న రహదారి

గోవిందరావుపేట ప్రభాతవార్తా



త్రివేళ రహదారి మీద వీధిలైట్లు లేక గతంలో ఈ రహదారి వెంట ఎన్నో ఎదురు ఎదురు గా వాహనాలు గుద్దుకొని ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాపాయ స్థితి కూడా ఏర్పడినాయి. ఇప్పుడు ఆ రోడ్డు మృతుకుహరం లాగ ప్రజల ప్రాణాలకు అంతరాయం కలిగించే లాగా ఉన్నది. పసర కూడలి నుండి మొద్దుగూడం నుండి లింగాల పోయే రోడ్డు మీద వరి కోత మిషన్లు,ట్రాక్టర్లు తిరుగుతూ పంట పొలాలలో ఉన్న బురద అంతా రోడ్లమీద కుమ్మరిచ్చుకుంట పోతున్న యజమానులు. ఒక పక్క చీకటి అయితే రహదారి పెంట వీధిలైట్లు లేక ఎన్నో సందర్భాల్లో ఈ రహదారి మీద ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి .ఇప్పుడు చీకట్లో రోడ్డు మీద ఉన్న మట్టి కుప్పలు పడి రహదారి మీద ప్రమాదాలు పోయే పరిస్థితి ఎక్కువగానే ఉన్నది. వ్యవసాయ పనులు నిమిత్తం ట్రాక్టర్లు, వారి కోత మిషన్లు తిరుగుతూ పంట పొలంలో ఉన్న బురద రోడ్డు మీద చేసుకుంటూ మాకేం సంబంధం లేనట్టు నిమ్మకు నీరెత్తినట్లు తిరుగుతున్న వరి కోత మిషన్, డాక్టర్ల వల్ల వల్ల ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహించాలి.పసర నుండి లింగాల పోయే రహదారి మీద పోవాలంటే ఇప్పుడున్న రోడ్డుని చూసి వాహనదారులు, ద్విచక్ర వాహనాలు నడిపేవారు భయభ్రాంతులకు గురవు తున్నారు. ప్రమాదాలు జరగకముందే గ్రామపంచాయతీ సిబ్బంది చొరవ తీసుకొని రోడ్డుమీద ఉన్న మట్టిని శుభ్రం చేసేలాగా చూడాలని, అటుగా వెళుతున్న ప్రజలు, వాహనదారులు కోరుకుంటున్నారు.




## బాలల రక్షణ, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం.

మల్లంపల్లి, ప్రభాతవార్త:




ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ములుగు జిల్లా పోలీస్ శాఖ, విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో 6 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల భాగంగా గురువారం మల్లంపల్లి గ్రామంలో యువత, మహిళలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ గంజాయి వంటి మాదక ద్రవ్యాల ప్రభావం యువతపై ఎలా ఉంటుందో వివరించారు. గంజాయి నిర్మూలనకు సమాజం కలిసికట్టుగా ముందుకు రావాలని, అలాగే బాల్య వివాహాల నిర్మూలనలో గ్రామస్తుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత, ఎస్సై యు. ఉపేందర్ రావు, గ్రామ ఉప సర్పంచ్ అంకం సురేష్ మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సీతక్కకి ఉత్తమ సేవా పురస్కారం

### ఎస్ ఆర్ ఎఫ్ ఫౌండేషన్ ప్రశంస.

### గుమ్మడి సోమయ్య హర్షం.



**మంగపేట ఏప్రిల్30, ప్రభాతవార్త.** పేదల తన బిడ్డ స్ఫూర్తితో ప్రజల కోసం నిత్యం అంకితభావంతో పనిచేస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్కకి శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మక ఉత్తమ సేవా పురస్కారం ప్రదానం చేశారు. సీతక్క గిరిజన ప్రాంతంలో జన్మించి, విద్యా వంతురాలై, ఆదివాసీ బిడ్డల వంటి ఎంతో మంది జీవితాలను ఎదిగించారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, చదువు కూడా ఒక సమాజ సేవగా మార్చి రోల్‌మోడల్‌గా నిలిచారని చదువుకు ఉద్యోగం కోసం మాత్రమే కాదు, సమాజాన్ని మార్చే శక్తిగా భావించి పోరాడారు.సాధారణ మహిళగా ప్రారంభించి అమ్మ ప్రయాణం, ప్రజల ఆశీర్వాదంతో ములుగు ఎమ్మెల్యేగా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మంత్రి సమాజానికి విశేష సేవలందిస్తున్నారు. కోవిడ్ సమయంలో 400కి పైగా గ్రామాల్లో ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఆహారం, నిత్యావసరాలు అందించి, గిరిజన గ్రామీణ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు.మన ఆడబిడ్డ సీతక్క జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తోంది. పరిస్థితులు ఎలా ఉన్నా కష్టాలు ఎంత ఉన్నా, సంకల్పం ఉంటే సమాజంలో ఉన్నత స్థానాలు అందుకోవచ్చు. సీతక్క, మీ సేవలకు మా కృతజ్ఞతలు ఈ మహోన్నత సేవలను గౌరవిస్తూ ఎస్ ఆర్ ఎఫ్ ఫౌండర్, మాజీ ఉపరాష్ట్రపతి ముత్యపరపు వెంకయ్య నాయుడు ఈ పురస్కారాన్ని ప్రకటించారు. పేదల పెన్నిధి, ఆదివాసీల ఆశాజ్యోతి, సీతక్కకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల, సీతక్క అభిమానులు అభినందనలు తెలియజేశారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన దుంపెల్లి గూడెం విద్యార్థులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**పదవ తరగతి ఫలితాల్లో దుంపలగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి పాఠశాల గ్రామ పరువు ప్రతిష్టలను పెంచారు. గురువారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు బుడుగ తిరుపతయ్య వార్త ప్రతినిధితో మాట్లాడుతూ, భూక్య గౌతమి 545, నల్ల హర్షవర్ధన్ 507, బానోత్ సోనీ 502, అద్భుతంగా రాణించారని పాఠశాల నుండి 15 మధ్య విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించి 100 ఫలితాలను సాధించామని అన్నారు. బొబ్బ విజయ్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో స్టడీ మెటీరియల్ పంపించేస్తారని, చైర్మన్ లావణ్య తెలిపారు. అనంతరం విద్యార్థులను సర్పంచ్ బి సీతారాం నాయక్, ఏ. ఏ. పీ.సి. చైర్ పర్సన్ కట్ల లావణ్య,ఉపాధ్యాయులు రవీందర్, జితేందర్, గణేష్, లక్ష్మీనారాయణ, హసీనా, భారతి, లక్ష్మి,అపర్ణ లు అభినందించారు.

## వైభవంగా శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు.

మంగపేట ఏప్రిల్30, ప్రభాతవార్త.



ఏప్రిల్ 27వ తేది నుండి మే 6వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వా హిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో బాగంగా 4రోజు గురుదవారం ఉదయం 8గంటలకు రమా సత్యనారాయణ స్వామి స్నపనం. చతుస్థానార్చన. సుదర్శన హోమం కార్యక్రమాన్ని భద్రాచలం సీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థానం అర్చకులు అమరవాది మూరళీకృష్ణమా చార్యుల బృందం నిర్వా హించారు. సాయంత్రం 6గంటల నుండి 8గంటల వరకు ఎదుర్కోలు కార్యక్రమం ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. వీరస్వామి, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు కురవి దేవస్థానం కార్య నిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ,తహసీల్దార్ తోట రవీందర్, మంగపేట ఎస్ ఐ. టీ వీ ఆర్. సూరి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్ కమిటీ సభ్యులు దేవస్థానం అర్చకులు.సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నాంచారమ్మ జాతర

### ఏర్పాట్లు పూర్తి చేసినట్టు నిర్వాహకుల వెల్లడి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



ఎరుకల ఆరాధ్య దైవమైనటువంటి నాంచారమ్మ జాతర కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకినీ రాజు తెలిపారు. వైశాఖ శుద్ధ పౌర్ణమి శుక్రవారం నాడు జాతర సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పళ్ళకొండ భాస్కర్ తో కలిసి గురువారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్రాగునీటి వసతి, రోడ్డు సౌకర్యం, వైద్య సౌకర్యం, ఎండ దెబ్బ తగలకుండా నీడ కోసం భారీ టెంట్లు వేయించామని భక్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా కావలసిన అన్ని ఏర్పాట్లు కల్పించామని తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి ఎరుకల కులస్తులు భారీగా తరలివస్తారని అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, కూడా హాజరవుతున్నట్లు రాజు పేర్కొన్నారు.

## మల్లూరు దేవస్థాన బ్రహ్మోత్సవల ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఎర్రంగారి సురేష్.

మంగపేట ఏప్రిల్30, ప్రభాతవార్త.



మంగపేట మండలం లోని మల్లూరు రెండవ యాదగిరిగుట్ట గా ప్రసిద్ధి గాంచిన స్వయంభూ గా వెలిసిన శ్రీ హేమచల లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నూతన ఉత్సవ కమిటీని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ. మంత్రి దనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచన మేరకు జరగబోయే బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ సమస్య తన ఎత్తకుండా ఉండేందుకు నూతన కమిటీ చైర్మన్ గా అదే గ్రామానికి చెందిన ఎర్రం గారి సురేష్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు మంత్రులకు, అదే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ కుంజా సూర్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ సంవత్సర బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ డైరెక్టర్లతో కలిసి సమన్వయంతో జాతరను విజయవంతం చేస్తామని తెలుపుతున్న ఈ కార్యక్రమంలో మల్లూరు దేవస్థానం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు రైతుల సమాయత్త అవగాహన

**పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త )** పరకాల మండలం పోచారం గ్రామంలో ఖరీఫ్ సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ కళాశాల, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" పేరుతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సేద్య పరిజ్ఞాన శాస్త్రవేత్త ఎ. సతీష్ మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించి అవసరానికి అనుగుణంగా వినియోగించాలని, నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పచ్చి ఎరువుల ప్రాముఖ్యత, సాగునీటి ఆదా పద్ధతులు, పంట మార్పిడి అవసరంపై వివరించారు.వృక్ష వ్యాధి శాస్త్రవేత్త యశస్వినీ మాట్లాడుతూ పంటలలో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, జీవ నియంత్రణ పద్ధతులు మరియు వాటి ద్వారా పర్యావరణానికి కలిగే లాభాలను రైతులకు వివరించారు.పరకాల మండల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీనివాస్ రావు ఎరువుల యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ చర్యలు, విత్తనాల లభ్యత, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బి. రాజయ్య, పోచారం గ్రామ సర్పంచ్ మధుకర్, ఉప సర్పంచ్ కొలపాక చందు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## మల్రిపల్లిగూడెం కాకతీయ విద్యాలయం విజయకేతనం

**100!! ఉత్తీర్ణతతో మెరిసిన విద్యార్థులు 572 మార్కులతో వంగ రోహిత్ మండల మూడో స్థానం: ప్రిన్సిపాల్ రామ్మూర్తి హర్షం పుష్పగుచ్ఛాలతో విద్యార్థులను అభినందించిన డీఈవో గిరిరాజ్ గౌడ్**

కమలాపూర్: ప్రభాతవార్త.





కమలాపూర్: "కష్టేఫలి" అనే నానుడిని నిజం చేస్తూ కమలాపూర్ మండలం మల్రిపల్లిగూడెం కాకతీయ విద్యాలయం పదవ తరగతి ఫలితాల్లో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ విద్యా సంవత్సరం పరీక్షలకు హాజరైన 23 మంది విద్యార్థులు 23 మంది ఉత్తీర్ణులై నూటికి నూరు శాతం ఫలితాలతో పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. ఈ విజయంలో పాఠశాల విద్యార్థి వంగ రోహిత్ 572/600 మార్కులతో మండల స్థాయిలో మూడవ ర్యాంకు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. "గెలుపు అనేది గమ్యం కాదు, ప్రయాణం" అన్నట్టుగా రోహిత్ చూపిన పట్టుదలకు ఈ ర్యాంకు నిదర్శనంగా నిలిచింది. అతనితో పాటు సల్వాల నేహా 556, పోరండ్ల జాహ్నవి 553, బూర సిరి చందన 533, పాక స్నేహాంజలి 533, తెప్ప శరణ్య 528, నానవేని మీనాక్షి 524, వంతడుపుల గణేష్ 517, తుమ్మల సంజు 515, సల్వాల సౌమ్య 505 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పది మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల బోధనా ప్రమాణాలకు అద్దం పడుతోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామ్మూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "ఈ విజయం ఒక్కరోజులో వచ్చింది కాదు. ఉపాధ్యాయుల దీక్ష, విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల త్యాగం కలిస్తేనే ఇలాంటి ఫలితం వస్తుంది. మండల స్థాయిలో ర్యాంకు సాధించిన వంగ రోహిత్‌కు, 500 పైగా మార్కులు తెచ్చుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి నా హృదయపూర్వక అభినందనలు" అని అన్నారు. "విద్య అనేది చీకటిని పారద్రోలే దీపం. మా పిల్లలు ఆ దీపాన్ని వెలిగించారు. ఈ ఫలితం మా బాధ్యతను మరింత పెంచింది. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, "గురువు చూపిన బాటలో నడిస్తే విజయం తథ్యం" అని నిరూపించిన ఉపాధ్యాయ బృందానికి, పిల్లల కోసం రాత్రింబవళ్లు శ్రమించిన తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీఈవో ప్రశంసలు: పుష్పగుచ్ఛాలతో సత్కారం కాకతీయ విద్యాలయం సాధించిన అద్భుత ఫలితాలపై హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. 100!! ఉత్తీర్ణత సాధించడంతో పాటు పది మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో గిరిరాజ్ గౌడ్, 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. "ఇలాంటి ఫలితాలు ఇతర పాఠశాలలకు స్ఫూర్తిదాయకం. ఉపాధ్యాయుల సమిష్టి కృషి, యాజమాన్యం ప్రోత్సాహం ఉంటే ఏ పాఠశాల అయినా ఉన్నత శిఖరాలను అధిరోహించగలదు" అని డీఈవో పేర్కొన్నారు. పాఠశాల సాధించిన 100!! ఉత్తీర్ణతపై గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. "చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకున్నట్టు" కాకుండా ఫలితాలతో తమ సత్తా చాటిన కాకతీయ విద్యాలయం ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది. ఉత్తీర్ణులైన విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని గ్రామ పెద్దలు, విద్యావేత్తలు ఆకాంక్షి ంచారు




## పది ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినుల జయకేతనం

**ధర్మసాగర్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జయకేతనం ఎగరవేశారు. ఈ సంవత్సరం పరీక్షలకు హాజరైన మొత్తం 48 మంది విద్యార్థినులు 48 మంది కూడా ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాన్ని సాధించడం విశేషం. విద్యార్థినులలో ఆర్. సాహితి 600 వందల మార్కులకు గాను 545 మార్కులు సాధించి ధర్మసాగర్ మండల స్థాయిలో 3వ ర్యాంకు దక్కించుకోగా, కె. హరిణి 531 మార్కులతో మంచి ప్రతిభ కనబరిచింది. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినులను కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ, వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ విజయంతో పాఠశాల ప్రతిష్ఠ మరింత పెరిగిందని, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## అధర్మ కాంటా

**కిరాణా దుకాణాల నుండి పత్తి కొనుగోళ్ల వరకు తూకాల్లో మోసాలు**

**తూనికలు, కొలతల్లో భారీ వ్యత్యాసం**

**నష్టపోతున్న రైతులు, సామాన్య ప్రజలు**

**పరకాల ప్రభాత వార్త**

)అడుగడుగునా మోసమే.. కిరాణం దుకాణాల్లో, కూరగాయల మార్కెట్, వ్యవసాయ మార్కెట్ లలో ఇలా ఎక్కడ చూసినా కాంటాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా రైతులు, సామాన్య ప్రజలు నష్టపోతున్నారు. మోసాలను గ్రహిస్తున్న పలువురు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవటం గమనార్హం. దీంతో వ్యాపారుల ఆగడాలకు అడ్డులేకుండా పోతుంది. ముఖ్యంగా గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న, ధాన్యం ఇతర పంటల ఉత్పత్తులను కొనుగోళ్లు చేసే వ్యాపారులు కాంటాల్లలో మోసాలకు పాల్పడుతూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు.. కిరాణా దుకాణాలు, కూరగాయలు, మటన్, చికెన్ మార్కెట్ లో పత్తిని కొనుగోలు చేసే వ్యాపారులు తూకం ఏదైనా వ్యాపారం మారినా నష్టపోతున్నది మాత్రం ప్రజలే. ప్రజలు విక్రయదారులుగా కొనసాగినా నష్టభారం మాత్రం సామాన్య ప్రజలపైనే పడుతుంది. రైతులు పండించిన కూరగాయలు, ధాన్యం కొనుగోలు చేసే సమయంలో నాణ్యత ఇతర ప్రమాణాలు చూపుతూ తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేయడంతో పాటు ధర్మ కాంటాల పేరుతో అధర్మ పద్ధతిలో నడుస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. మధ్యవర్తులుగా వ్యవహరించి రైతుల నుండి కొనుగోలు చేసి మార్కెట్ లో కూరగాయలను విక్రయించే వ్యాపారులు తూకాల్లో మోసం చేస్తు అధిక ధరలకు విక్రయిస్తు ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నారు. పత్తిని కొనుగోలు చేసే వ్యాపారులైతే మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏడాది కష్టించిన పండించిన రైతుల నోరు కొట్టి మరి ధనవంతులుగా మారుతున్నారు



## గిన్నిస్ వరల్డ్ రికార్డు లో దర్గా ఖాజీపేట యువతి ప్రతిభ

**ఏప్రిల్30(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్**

హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగాఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన లార్జెస్ట్ కరాటే డిస్నే గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో దర్గా ఖాజీపేట కు చెందిన గోవిందు. నర్మద 11 నిమిషాల్లో 40 సార్లు కరాటే కటా చేసి తన ప్రతిభ చాటుకుని గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. ఈ అవార్డు సీనియర్ గ్రాండ్ మాస్టర్, జయంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్నిఅందుకున్నారు. ఈ విజయం దర్గా ఖాజీపేట కు గర్వ కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ మాస్టర్, కియో జపాన్ షూటో ఖాన్ ఐ. రామ్ మోహన్ రెడ్డి, సీనియర్ కరాటే, మాస్టర్, గోవిందు, విజయ్ కుమార్ పాల్గొన్నారు



## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**ఏప్రిల్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ పేరిట రేవంత్ రెడ్డి వారి పార్టీ అధినేత రాహుల్ గాంధీని తీసుకొచ్చి వరంగల్ లో సభ పెట్టారు. రెండున్నరేళ్లైనా రైతులకు నాడు ఇచ్చిన డిక్లరేషన్‌ను అమలు చేయలేదు అని విమర్శించారు. ఎన్నికలకు ముందు 420 హామీలు, 6 గ్యారంటీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసింది అని అన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ అన్యాయం చేసింది, కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఎండగట్టేందుకు మే 6న ఓరుగల్లు వేదిక సభ పెడుతున్నాం అని అన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు గారు మాట్లాడుతూ మే 6 2022న కాంగ్రెస్ పార్టీ రైతు సభ పెట్టి, రాహుల్ గాంధీ తో రైతు డిక్లరేషన్ ప్రకటన చేశారు. రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని రైతులకు 50,000 కోట్లు రుణమాఫీ అవసరం కాగా, కేవలం 20,000 కోట్లు మాత్రమే మాఫీ అయ్యింది రుణమాఫీపై ఎక్కడా స్పష్టత లేదు, ఎంత మందికి రైతులకు రుణమాఫీ చేశారు అంటే సమాధానం లేదు. రుణమాఫీ 30 శాతం మించి జరగలేదు, పంటలకు బోనస్ లేదు, రైతు భరోసా 10 వేలు కాదు 15 వేలు ఇస్తామని అన్నారు, రెండు సార్లు ఎగొట్టారు. రైతు బంధు పంటలు కోసే టైం లో ఇస్తున్నారు, అది కూడా ఎకరం ఎకరం ఇస్తామని అంటున్నారు. ఓరుగల్లు జిల్లాలో 4.5 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండుతే ఎక్కడా సక్రమంగా కొనుగోళ్లు చేయడం లేదు. వడ్లు కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదు, ఒక్కో కేంద్రంలో వేయి క్వింటాల్ వరకు పంట కొనుగోలు కేంద్రాలకు చేరింది. కాంగ్రెస్ సర్కారులో యూరియా సక్రమంగా అందడం లేదు, విద్యుత్ సరఫరా సక్రమంగా అందడం లేదు, రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ రైతాంగానికి తెలిపేందుకు వరంగల్ రైతు సదస్సు. ఉమ్మడి జిల్లా పార్టీ శ్రేణులతో కలిసి సదస్సుకు రావాలని కేటీఆర్ ను కలిసి కోరాం వారు హాజరవుతారు. ఉమ్మడి వరంగల్ నుంచి 10 వేల మంది రైతులతో ఈ రైతు సదస్సు ఉండనుంది. సభ నిర్వహణకు అనుమతులు ఇవ్వడం లేదు. కేడీసీ, కుడా గ్రౌండ్ లో సభ పర్మిషన్ కోసం ప్రయత్నిస్తే... అధికారులు ప్రభుత్వ ఒత్తిడి తో అనుమతులు ఇవ్వలేదు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన రైతు డిక్లరేషన్, 6 గ్యారంటీ లు, 420 హామీలు అమలు కోసం బీఆర్ఎస్ పోరాడుతుంది. రైతులకు అమలు కానీ హామీలు ఇచ్చి ఆ హామీలు అమలు మరిచి రైతుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొట్టింది. హనుమకొండ హంటర్ రోడ్ లోని ప్రయివేట్ స్థలంలో రైతు సదస్సు నిర్వహించనున్నాం. 2027 లో రైతుల పక్షాన ఒక సభ, 2028లో మరో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం. రైతు డిక్లరేషన్ సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు, ప్రస్తుత మంత్రివర్యులు సీతక్క డిక్లరేషన్ ప్రకటన సమయంలో వేదికపై ఉన్నారు. నాడు హామీ ఇచ్చిన సమయంలో ఉన్న నేతలు నేడు అమలు కోసం పాటు పడాలి. సీతక్క రీల్ లైఫ్ నుంచి రియల్ లైఫ్ లోకి రావాలి రైతు డిక్లరేషన్ అమలుకు కృషి చేయాలి. మాజీ మంత్రివర్యులు తాటికొండ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ పునర్ నిర్మాణం కోసం కేసీఆర్ పిలుపు ఇచ్చారు. తెలంగాణ రైతాంగం ఆగమాగం అవుతోంది. రెండున్నరేళ్లలో తెలంగాణలో 813 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదు అని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం రేవంత్ రెడ్డి నాటకాలు ఆడుతున్నారు, కౌలు రైతులకు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తాము అన్నారు. ఏవీ కూడా అతీగతి లేదు. రైతులు పండిన పంటల కొనుగోళ్లు సక్రమంగా చేయడం లేదు, రైతులకు గన్నీ బ్యాగ్ ల సరఫరా చేయడం లేదు, కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు జరగడం లేదు, కొనుగోలు కేంద్రాల్లో వసతులు లేవు, కేసీఆర్ రైతులను రాజు చేశారు, రైతుల ఊసురు తీస్తున్నాడు రేవంత్ రెడ్డి. రాక్షసుడిలా రేవంత్ పాలన నడుపుతున్నాడు. రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రైతు డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు డిక్లరేషన్ అమలుకు దుమ్మా కొట్టారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుంది అని అన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు చింతల యాదగిరి, ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, నాయకులు నాయిమొద్దీన్, ఎడ్ల వేణు, పులి రజినీకాంత్, సల్వాజి రవీందర్ రావు, వెంకన్న, పానుగంటి శ్రీధర్, మూటిక రాజు, సుమిత్ జోసఫ్, గౌస్ ఖాన్, ఇస్మాయిల్, బండి రజినీకుమార్, తదితరులు పాల్గొన్నారు



# పేద విద్యార్థులకు మాస్ అండ

## ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత

**వర్ధన్నపేట/ఏప్రిల్ 30 ప్రభాత వార్త**



ఆర్థిక ఇబ్బందులు ఉన్నత చదువులకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో మహా ఆది సేవ సంస్థ (లీతిలీలీ) నిరంతరం కృషి చేస్తోందని ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ సీనపెల్లి విక్రమ్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు సుమారు 37 లక్షల రూపాయలను విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఖర్చు చేసి, సేవా దృక్పథంతో ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. సేవ కార్యక్రమంల్లో భాగంగా వర్ధన్నపేట పట్టణానికి చెందిన జలగం శోభన్ బాబు కుమార్తె జలగం అక్షయ, ప్రస్తుతం సిద్ధిపేటలో బి.ఎస్.సి నర్సింగ్ (ఓ.టి.టి) ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శోభన్ బాబుకు నలుగురు కుమార్తెలు కావడంతో, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. తన పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలనే తపన ఉన్నప్పటికీ, రెండో సంవత్సరం ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆయన ఖిమాస్ఖి సంస్థను ఆశ్రయించారు. బాధిత కుటుంబం పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన సంస్థ ప్రతినిధులు వెంటనే స్పందించారు. వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప, ఎస్.ఐ సరితల సమక్షంలో అక్షయ కు 10,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా, అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన మాగి వనిత హన్మకొండలో బి.ఎస్.సి నర్సింగ్ చదువుతోంది. ఫీజు సమస్య తలెత్తడంతో ఖిమాస్ఖి సంస్థను సంప్రదించగా, వారు పరిశీలించి 15,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కలలను సాకారం చేయడంలో మహా ఆది సేవ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని, దాతృత్వ గుణం ఉన్న ఇలాంటి సంస్థలు సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ శంకర్, గాయాల సుమన్, సుదర్శన్, నిరంజన్, శ్రీ ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు. తమ కష్టకాలంలో ఆదుకున్న ఖిమాస్ఖి సంస్థకు మరియు సహకరించిన పెద్దలకు అక్షయ ,వనిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## గీసుగొండ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఘనంగా పా: జయశంకర్ బడిబాట కార్యక్రమం

**గీసుకొండ ఏప్రిల్ 30 ప్రభాతవార్త.**



గీసుగొండ మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులఖి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఖికార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం ( 2025 26 ) లో పదవ తరగతి పరీక్షలలో 32 మంది విద్యార్థులు హాజరుకాగా 29 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుడికాల సుభాష్ మాట్లాడుతూ ఇష్టపడి ప్రణాళిక బద్ధంగా చదవడం వలన విద్యార్థులు ఉత్తీర్ణులైనరని విద్యార్థులను అభినందించారు. అలాగే ఉపాధ్యాయులు పూర్తిగా అంకితభావంతో బోధించడం వలన ఉత్తమ ఫలితాలు సాధించారని ఉపాధ్యాయులను కూడా అభినందించారు. ఈ సం: 10 తరగతి పరీక్షలలో ప్రథమ స్థానం పొందినఖి తాళ్లపల్లి ప్రతిభ 503 మార్కులుఖి ద్వితీయ స్థానము ఈ ఉషశ్రీ 488 మార్కులు, తృతీయ స్థానము డి. సృజన 477 మార్కులు సాధించారని వారిని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందము అభినందించారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ ప్రధానోపాధ్యాయులు కె. సుభాష్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం ఏ ఏ పి సి చైర్ పర్సన్,ఖి దౌడు మమతఖి గ్రామములో ని విద్యాభిమానులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల ఐక్యత తోనే ఎస్సీ హోదా సాధిస్తాం

### ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

**వరంగల్ సిటి ఏప్రిల్30 ప్రభాతవార్త**



దళిత క్రైస్తవులు ఐక్యంగా ఉండి పోరాడితే ఎస్సీ హోదా తప్పకుండా సాధిస్తామని ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ లో దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఆయుబ్, సీపీఎం జిల్లా నాయకులు సింగారపు బాబు, ఎం సీ పీ ఐ నగర అధ్యక్షులు మాలోతు సాగర్, తెలంగాణ రాష్ట్ర ద్రావిడ ప్రజా సమితి అధ్యక్షులు పూసల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో దళిత లకు క్రైస్తవులకు అన్యాయం జరుగుతుంది అన్నారు. దళిత క్రైస్తవులు 60 లక్షల మంది ఉన్నప్పటికీ ఒక్క పార్టీ టికెట్ కూడా ఇవ్వలేదు అన్నారు. 30 ఏళ్ల వర్గీకరణ పోరాటంలో దళిత క్రైస్తవులు ఎక్కువగా ఉన్నారు. దళిత క్రైస్తవులకు ప్రీమియర్ లేకపోవడంతో 30 ఏళ్ల పోరాట ఫలితంగా వర్గీకరణ ద్వారా సంపన్నులకే న్యాయం జరిగిందన్నారు. 16 రాష్ట్రాలలో మతమార్పిడి వ్యతిరేక చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తెచ్చి ఎస్సీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయుబ్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అసమానతలు పెరిగిపోతున్నాయి. కులాల మధ్యలో మతాల మధ్యలో చిచ్చులు పెట్టి బిజెపి పాలిస్తుందన్నారు. దళిత క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ సంధర్భంగా వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దళితులను ఎస్సీ లుగా గుర్తించడం లేదని దళిత క్రైస్తవులు ఐకమత్యం తో పోరాడి ఎస్సీ హోదా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నేతలు, దళిత సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల్లో నిలిచిన కాంటాలు

### వర్ధన్నపేటలో రైతుల ఆవేదన

**వర్ధన్నపేట/ఏప్రిల్ 30 ప్రభాత వార్త**



మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభమై నాలుగు రోజులు గడుస్తున్నా, ఇప్పటి వరకు కాంటాలు (తూకం) మొదలుపెట్టకపోవడంపై రైతులు , స్థానిక నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం కారణంగా ఆరుగాలం శ్రమించిన రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బి.ఆర్.ఎస్ నాయకులు పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో ప్రారంభం అయిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడిన అనంతరం మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి , పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారని గుర్తు చేశారు. ధాన్యం రాశులు పోసి ఉన్నా కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో భద్రత కరువైందని మండిపోతున్న ఎండల వల్ల రైతులు ధాన్యం కాపాడుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి కొనుగోలు కేంద్రాల్లో అధికారులను వెంటనే నియమించి, రైతులకు టోకెన్ల ద్వారా సమయాన్ని కేటాయిస్తే గంటల తరబడి నిరీక్షి ంచాల్సిన అవసరం ఉండదని సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ గందరగోళం నెలకొందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిలివేరు కుమారస్వామి, గుజ్జ వీర రాఘవ రావు, తిరుపతి సురేష్, తుమ్మల శ్రీధర్, బాణోతు నవీన్, సింగరాబోయిన రాజశేఖర్, తుమ్మల రవీందర్, సోషల్ మీడియా ఇన్చార్జి సిల్వర్ శ్రీధర్, ఎలికట్టే యాకయ్య, పిట్టల రాజు, మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నునావత్ వసంత్, కంజర్ల మహేష్, మాలోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండలో ఎస్ఐఆర్ పురోగతిపై ఎంఆర్ఓ సమీక్ష

**గీసుగొండ ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



గీసుగొండ మండలంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తహసీల్దార్ రియాజుద్దీన్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయం మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని ఆయన సమీక్షి ంచారు. ఈ సందర్భంగా గీసుగొండ మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రస్తుతం 74.15 శాతం మేర పూర్తయిందని అధికారులు తెలియజేశారు. ఈ పురోగతిని మరింత పెంచి, నిర్ణీత గడువులో 90 శాతానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి బీఎల్ఓలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ అనుసంధానంలో భాగంగా ఓటర్లు 2002 ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకుని తమ పేరు, తల్లిదండ్రులు లేదా తాతల వివరాలను సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. అలాగే తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను వినియోగించుకోవాలని సూచించారు. మండలంలోని గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, సర్పంచ్‌లు ప్రజల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ప్రతి ఓటరు అనుసంధాన కార్యక్రమంలో పాల్గొనేలా సహకరించాలని తహసీల్దార్ కోరారు. గీసుగొండ మండల ప్రజలు ఎవరైనా సందేహాలు ఉంటే తమ సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి కాలనీ పెద్దలు, సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, అనుసంధాన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, సూపర్వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ (రెగ్యులర్/దూర విద్య) పరీక్షలను రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం హన్మకొండ నగరంలోని పలుకేంద్రలల్లో పర్యవేక్షించారు. ఈసందర్భంగా పరిక్షా తీరుతెన్నులను పరిశీలించారు. పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ పద్మజ రిజిస్ట్రార్ వెంట ఉన్నారు.

# రాజకీయ ఆధిపత్యపోరుకు వేదికగా కౌన్సిల్ సమావేశం..!

### - కుర్చీ కొట్లాటతో చర్చలు లేకుండానే ముగిసిన కౌన్సిల్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మున్సిపల్ సాధారణ సమావేశం కుర్చీలవివాదంతో అస్తవ్యస్థమై, ఎటువంటి చర్చలు జరగకుండానే ముగిసింది. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమావేశం రాజకీయ ఆధిపత్య పోరుకు వేదికగా మారింది.సమావేశంలో వైస్ చైర్మన్‌కు పోడియంపైన సీటు కేటాయింపు అంశంపై తలెత్తిన వివాదం కౌన్సిలర్ల మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు చైర్మన్ పక్కన సీటు ఇవ్వాలని పట్టుబడగా, ప్రోటోకాల్ కారణంగా అధికారులు నిరాకరించారు.దీంతో ఆగ్రహం చెందిన కౌన్సిలర్లు పోడియం ముందు బైఠాయించి నిరసన చేపట్టడంతో సమావేశం పూర్తిగా స్తంభించింది. ఎటువంటి అజెండా అంశాలపై చర్చ జరగకుండానే సమావేశాన్ని ముగించారు.ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లవంటి కీలక సమస్యలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, వాటిని పక్కనబెట్టి కుర్చీల కోసం గొడవ పడటం ప్రజాప్రతినిధుల బాధ్యతారాహిత్యాన్ని చూపిస్తోందని విమర్శిస్తున్నారు.



# ప్రొటోకాల్ ఉల్లంఘనపై బీఆర్ఎస్ నేతల తీవ్ర విమర్శలు

**జనగామ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

జనగామ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ బాడీ సమావేశంలో చోటుచేసుకున్న పరిణామాలపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌లు గాడిపల్లి ప్రేమలతరెడ్డి, పోకల జమున మాట్లాడారు. మున్సిపల్ సమావేశాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ముఖ్యంగా భార్య చైర్మన్‌గా ఉన్న సందర్భంలో భర్త అధికారిక సమావేశాలకు హాజరవడం సరైన పద్ధతికాదని, ఇది స్పష్టమైన ప్రోటోకాల్ ఉల్లంఘన అని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులస్థానంలో ఇతరులు వ్యవహరించడం ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధమని విమర్శించారు.అలాగే, మున్సిపల్ సమావేశాలకు సంబంధించిన బడ్జెట్‌లను కౌన్సిలర్లు, వైస్ చైర్మన్‌ను సంప్రదించకుండా కేటాయించడం తీవ్ర అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. అధికారిక గుర్తింపు లేకుండా సమావేశాల్లో పాల్గొనడం పరిపాలనా వ్యవస్థకు భంగం కలిగిస్తుందని తెలిపారు.స్టేజ్ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్‌కు తప్పనిసరిగా ప్రత్యేక చైర్ కేటాయించి, తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిటీ ఏర్పాటు జరిగినప్పటికీ కోఆప్షన్ కమిటీని ఇంకా ఎన్నుకోకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్లుతెరిచి, ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా పాలన అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ చైర్‌పర్సన్‌లు గాడిపల్లి ప్రేమలత రెడ్డి, పోకల జమున, ప్రస్తుత మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, తాళ్ల సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు ఎనగందుల అనూష కృష్ణ, సుగుణాకర్ గౌడ్, సేవెల్లి మధుసూదన్, గంగరబోయిన అనిత మల్లేష్, పానుగంటి సువార్త, సజ్జ దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# లీగల్ నోటీసులతో బెదిరిస్తే భయపడం..

### - విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - ఉపాధ్యాయ, విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు

**దేవరుప్పుల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రంలోని బాలయేసు ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ జేసురాజు దౌర్జన్యపూరిత ప్రవర్తనను ఖండిస్తూ ఉపాధ్యాయ సంఘానికి, రిపోర్టర్లకు జేసురాజు లీగల్ నోటీసులు పంపించి బెదిరింపు చర్యలపై ఉపాధ్యాయ విద్యార్థి ప్రజాసంఘాలు మండిపడ్డాయి. గురువారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం హైస్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు సంయుక్తంగా జేసురాజు చర్యలను నిరసిస్తూ అతనిమీద పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు ఆ పాఠశాలపైన సమగ్ర దర్యాప్తు జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా సెలవురోజుల్లో పాఠశాల నిర్వహిస్తున్న విషయాన్ని నిర్ధారించుకోవడానికి పాఠశాల సందర్శనకు వెళ్లిన ఎంఈవో గుంటిపల్లి కళావతిపై దాడిచేసిన విషయం విధితమేనని, అదేవిధంగా వార్తలు రాసిన పలుపత్రికల విలేకరులకు, మండల విద్యాశాఖ అధికారికి అండగా నిలిచిన ఉపాధ్యాయ సంఘాల బాధ్యులకు లీగల్ నోటీసులు పంపించి భయపెట్టాలని చూస్తున్న బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ జేసురాజు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎంఈవోపై దాడి చేసిన బాలయేసు కరస్పాండెంట్ పైన పోలీసులు కఠిన చర్యలు తీసుకొని పక్షంలో ఈ విషయమై జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా ఐక్య కార్యాచరణ రూపొందించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘానికి, విలేకర్లకు పంపిన లీగల్ నోటీసులను బేషరతుగా జేసురాజు వాపస్ తీసుకోవాలని, విద్యార్థి ఉపాధ్యాయ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సింగారపు రమేష్, బిఎస్పిజిల్లా ప్రధాన కార్యదర్శి మబ్బు ఉదయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సుమ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్, బి.ఎస్.పి కోశాధికారి తాండ్ర అఖిల్, ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిర్రు నాగేశ్వర్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.డి.షరీఫ్, ఇ. రాంరెడ్డి, డిటిఎఫ్ మండల నాయకుడు గైని శంకరయ్య, యుటిఎఫ్ మండల ప్రతినిధి సుజిత్, డిటిఎఫ్ ఉపాధ్యాయులు చిత్రాల శ్రీనివాస్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభకు గుర్తింపుగా ఘనంగా సత్కారం

**నర్మెట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శపాఠశాల, నర్మెట్టలో బుధవారం విడుదలైన పదవతరగతి ఫలితాలలో విద్యార్థిని వి.నక్షత్ర 566 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమస్థానాన్ని దక్కించుకుంది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా గ్రామసర్పంచ్ శ్రీధర్‌గౌడ్ నగదు బహుమతితో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.పుష్పకుమారి మాట్లాడుతూ నక్షత్ర సాధించిన ఈ విజయాన్ని పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడి చదివితే ఇలాంటి ఉన్నత ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె అన్నారు. భవిష్యత్తులో కూడా నక్షత్ర మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే ఉపాధ్యాయులు మాట్లాడుతూ, నక్షత్ర క్రమబద్ధమైన చదువు, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తంచేస్తూ పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి పాఠశాల ఉపాధ్యాయులు, రోజా రమణి , సత్యకుమారి కంప్యూటర్ ఆపరేటర్ రాజేష్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని నక్షత్రను అభినందించారు.






# ధాన్యం కొనుగోళ్లను పక్కాగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**బచ్చన్నపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

జిల్లాలో ఏర్పాటు చేసిన 234 ధాన్యంకేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలని, ఇందుకు వ్యవసాయ, సివిల్ సప్లై తదితర శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేటలో



ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు అయిన ధాన్యంసెంటర్‌లో ఉండకూడదన్నారు. ఏ రోజుకారోజు ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కాంటకి ఒక బ్యాచ్, లోడ్ చేసేందుకు ఒక బ్యాచ్ సిబ్బందిని పెట్టుకొని వెంటవెంటనే ధాన్యం కొనుగోలు, రవాణా అయ్యేలా కల్పించాలన్నారు. ప్రతీసెంటర్ కి రవాణాకోసం వెహికిల్‌ని కేటాయించామని, లోడింగ్, అన్‌లోడింగ్ ఆలస్యం జరగకూడదన్నారు. గోనె సంచులు కూడా సరిపడా ఉన్నాయని, కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగడంలో నిర్వాహకులు బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. ధాన్యం కొనుగోలు, రవాణాకి సంబంధించి ఏ సమస్య అయిన తమ దృష్టికి వెంటనే తీసుకు రావాలన్నారు. వేసవి ఎండల తీవ్రత చాలాఎక్కువగా ఉందని కేంద్ర నిర్వాహకులు వడ దెబ్బ తగలకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. అలాగే రైతులకు కూడా అవగాహన కల్పించాలన్నారు.

# పెట్రోల్‌బంక్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

**బచ్చన్నపేట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం చిన్నరామచర్ల గ్రామంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్‌ను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బచ్చన్నపేట మండలం చిన్నరామెంచర్ల గ్రామంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్‌ను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెట్రోల్, డీజిల్ నిల్వలను రిజిస్ట్రార్ సరిపోల్చి పరిశీలించారు. నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు గుర్తించి, ఇదే విధంగా నిర్వహణ కొనసాగించాలని ఆదేశించారు. అలాగే సీసీటీవీ ఫుటేజ్‌ను సురక్షితంగా భద్రపరచాలని, అగ్ని ప్రమాద నివారణకు సంబంధించిన నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.



# ఆర్టీసీ ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్‌ను జూన్ 2న ప్రకటించాలి

నర్సంపేట,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం అయినటువంటి ఆర్టీసీ ప్రభుత్వ విలీన ఆపాయింటెడ్ డేట్‌ను తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం జూన్ 2న ప్రకటించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ( టీజేఎంయూ) నర్సంపేట డిపో వ్యవస్థాపక సెక్రటరీ గొలనకొండ వేణు గురువారం విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం ఇటీవల ఆత్మ బలిదానం చేసుకున్న నర్సంపేట డిపో డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ మరణాంతరం రెండు జేఏసీ నాయకులు ప్రభుత్వంతో జరిగిన చర్చలలో విలీనంతో పాటు 2021 పీఆర్సీ, పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని ఒప్పుకొని చారిత్రక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు వేణు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం సుదీర్ఘంగా పోరాటం చేసిన యావత్ ఆర్టీసీ కార్మికులు ముందుగా విలీనాన్నే కోరుకుంటున్నారు తప్పా, యూనియన్ ఎన్నికలు కాదని ఆయన అన్నారు.కావున తెలంగాణ ప్రభుత్వం మొదట ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్‌కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి జూన్ 2న ప్రకటన చేయాలని వేణు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కానీ విలీన కమిటీలో యూనియన్‌లు ఉండాలన్న నిర్ణయం కూడా మంచిదే.. కానీ విలీన కమిటీల చేరడానికి యూనియన్ ఎలక్షన్‌లో గెలిచిన సంఘమే కమిటీలో ఉంటుందని అనడం సరైనది కాదని,ఇది కాలయాపన వ్యవహారం మాత్రమే



అని ఆయన అన్నారు.రెండు జేఏసీలుగా ఎలా మంత్రుల కమిటీలో చర్చలు చేశారో అలాగే ఇప్పుడు కూడా విలీనా కమిటీలో రెండు జేఏసీల నుండి ఇద్దరేసి యూనియన్ నాయకులను కమిటీలో చేర్చుకుంటే సరిపోతుందని వేణు అభిప్రాయపడ్డాడు.ఈ నెల రోజుల వ్యవధిలో అధ్యయనం చేసి కమిటీకి విలీన నివేదిక ఇచ్చేసి జూన్ 2న ప్రకటిస్తే యావత్తు ఆర్టీసీ కార్మికులందరూ హర్షం వ్యక్తం చేస్తారని అన్నారు. నర్సంపేట బస్టాండుకు శంకర్ గౌడ్ ప్రయాణ ప్రాంగణం అని నామకరణం చేసి పెట్టాలని గొలనకొండ వేణు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రహ్మణులుగా ప్రకటించాలి

నర్సంపేట,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రహ్మణులుగా ప్రకటించాలని వరంగల్ జిల్లా అధ్యక్షులు మాటూరి (కురిమిల్ల) రమేష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులాల వారిగా జనాభాలో విశ్వబ్రాహ్మణ కులంలో విశ్వబ్రాహ్మణ వృత్తులైన కమ్మర, వడ్రంగి, కంచర, శిల్పకారులు, కంసాలి (అవుసుల) అనే వృత్తులను కులాలుగా ప్రకటించినందున రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులుగా ప్రకటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యశారద కు విశ్వబ్రాహ్మణ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాటూరి (కురిమిల్ల) రమేష్ సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు ప్రకటించిన సందర్భంగా విశ్వబ్రాహ్మణ



వృత్తులైన కమ్మరి, వడ్రంగి , కంచర, శిల్పకారు, స్వర్ణకారులైన ఈ ఐదు వృత్తులను కులాలుగా పరిగణించకుండా వృత్తులుగా మాత్రమే గుర్తించి విశ్వబ్రాహ్మణులుగానే పరిగణించాలని డెడికేటెడ్ కమిటీకి మా విశ్వబ్రాహ్మణ సంఘాలు నివేదికలు, వినతులు ఇచ్చారని తెలిపారు.మా వినతులను పరిగణలోకి తీసుకోలేదని, ప్రభుత్వం ప్రకటించిన కులాల వివరాల ద్వారా మాకు అర్థమై మీకు మా సంఘాల ద్వారా విజ్ఞప్తి చేయుచున్నాము. మా వృత్తులను ప్రభుత్వం ద్వారా ఆర్థిక ప్రయోజనం క్రింద ఇతర అభివృద్ధి సంక్షేమ ప్రయోజనాల రిత్యా మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు.కులంగా మాత్రం విశ్వబ్రాహ్మణ కులంజాబితాలో కాకుండా మా జనాభాను విడి విడిగా ప్రకటించారు, కాబట్టి దయచేసి ఒకే కులం ఒకే జనాభాగా పరిగణలో తీసుకొని గెజిట్ ద్వారా మా ఐదు కులాల జనాభాగా విడివిడిగా ప్రకటించిన జనాభాను విశ్వబ్రాహ్మణులు అనబడే మమ్ములను ఒకే కులంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నా మని అన్నారు.కావున మా విజ్ఞప్తిని ప్రభుత్వం గుర్తించి తక్షణమే విశ్వబ్రాహ్మణ కులంగా ప్రకటిస్తారని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పంచకోటి సాంబమూర్తి, కోశాధికారి సింధోజు సుమన్ కమిటీ సభ్యులు గన్నోజు సంజీవ, ఊసాల శ్రీనివాస్, గన్నోజు బాబు చారి తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో గురజాల జడ్పిహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట,ఏప్రిల్ 30,ప్రభాతవార్త

పదవ తరగతి ఫలితాల్లో గురజాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారు.గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల నుంచి 27 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.548 మార్కులతో తెప్ప మణికంఠ, 520 మార్కులతో తుత్తురు అక్షర, 492 మార్కులతో తుత్తురు వర్ష 490 మార్కులతో పెండ్యాల అక్షర ఉత్తీర్ణులైనారని తెలియజేశారు. ఉత్తీర్ణులైన 26 మంది విద్యార్థులలో 25 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తమ మార్కులు సాధించారని వివరించారు.సబ్జెక్టుల వారీగా తెలుగులో 91 మార్కులు,హిందీలో 93 మార్కులు, ఇంగ్లీషులో 91 మార్కులు,




గణితంలో 87 మార్కులు, సామాన్య శాస్త్రంలో 94 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 98 మార్కులు సాధించి చక్కటి ప్రతిభను కనబరిచారని ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అభినందించారు.అత్యుత్తమ ఫలితాలను సాధించడంలో ఉపాధ్యాయ బృందం సమిష్టిగా కృషి చేసి నిరంతరం విద్యార్థుల ఫలితాలను విశ్లేషిస్తూ కృషి చేశారని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బండారి చంద్రరావు అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను బోకెలతో సత్కరించారు .పేరెంట్స్ ను ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ ఈ ఫలితాలు గురుజాల గ్రామానికి గర్వకారణం అని అన్నారు.గ్రామంలోని పేరెంట్స్ అందరూ ఆలోచించి ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని ఈ ఫలితాలను చూసి మిగతా పేరెంట్స్ అందరు కూడా తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని గ్రామ సర్పంచ్ బండారు చంద్రరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గురుజాల విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు గాదె సాంబయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎడ సరిత, జి జి ఆర్ పల్లి మాజీ సర్పంచ్ రమేష్, పేరెంట్స్ ఉపాధ్యాయులు పి అర్పిత, ఈ చంద్రశేఖర్, ఎం ఏ సాదత్, ఏ చంద్రకళ, ఎం నాగరాణి, వి రవికుమార్, బి రవీందర్, బి రమేష్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్, ఎండి రాయబోస్‌లు పాల్గొన్నారు.

# సమాజంలో అందరిని సమానంగా చూడాలి

దుగ్గొండి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

సమాజంలో అందరిని సమానంగా చూడాలని స్థానిక తహసీల్దార్ ముస్కు సమ్మక్క అన్నారు. మండలంలోని పోనకల్ గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులతో పాటు సమానంగా స్త్రీలను చూడాలన్నారు. హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాంబాబు, ఏపీఎం రమేష్‌కుమార్, శరత్‌కుమార్ తదితరులు



పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం

### -పర్యావరణాన్ని కాపాడుకుందాం

నల్లబెల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని మండలంలోని అరవయ్యపల్లి గ్రామ సర్పంచ్ మాలోతు రాంలాల్ పేర్కొన్నారు.గురువారం గ్రామంలోని గ్రామపంచాయతీ నిధుల నుండి స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేసి గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాంలాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారితో గాలి నీరు నిప్పు ఆకాశం కలుషితమైపోయి అడవులు అంతరించిపోవడంతో పాటు మానవాళి మనుగడకు జీవకోటికి ముప్పు వాటిల్లే ప్రమాదం అంచున సమాజం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయం నిద్ర లేచిన నుండి రాత్రి పడుకునే వరకు ప్రతి పనిలో ప్లాస్టిక్ వాడకంతో అనేక అనారోగ్య సమస్యలు ఎదురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఈ వినూత్న కార్యక్రమం ఏర్పాటుచేసి గ్రామస్తులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గ్రామంలో జరిగే శుభకార్యాలకు గ్రామపంచాయతీలో 200 రూపాయలు చెల్లించి ఈ స్టీల్ బ్యాంకులో ఉన్నటువంటి స్టీల్ ప్లేట్లు గ్లాసులు మూతలతోపాటు ట్రేలు తీసుకువెళ్లి మళ్లీ శుభకార్యాల కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తీసుకువెళ్లిన స్టీలు వస్తువులను గ్రామపంచాయతీలో డిపాజిట్ చేయాలని ఆయన కోరారు.మొదటిసారిగా గ్రామానికి చెందిన గుండారపు సారయ్య కుమార్తె వివాహంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి 200 స్టీల్ ప్లేట్లు 100 స్టీల్ గ్లాసులను గ్రామపంచాయతీ ద్వారా అద్దెకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం పై సమరభేరి మ్రోగించి కాలుష్యరైత సమాజానికి బాటలు వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జరుపుల రమేష్,పంచాయతీ కార్యదర్శి పి శారద,వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం

నల్లబెల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అని మండలంలోని కొండాపూర్ సర్పంచ్ అబ్బరబోయిన లలిత సురేష్ పేర్కొన్నారు.గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో కొండాపూర్ గ్రామానికి చెందిన కల్తి సంబయ్య స్వప్న దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరీ కాగా ఆ మంజూరి పత్రాలను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండా వెంకటనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కలలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన గుర్తు చేశారు.ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.అనంతరం ముగ్గు పోస్తే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉప సర్పంచ్ కల్తీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గంటి శ్రీరామ్మూర్తి పదవీ విరమణ వేడుక

మల్హర్ రావు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

మల్హర్ రావు మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ గంటి శ్రీరామ్మూర్తి గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో మండల నాయకులు, అధికారులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, తహసీల్దార్ కె. రవి కుమార్, ఎంపీడీఓ క్రాంతి కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని శ్రీరామ్మూర్తి దంపతులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను



అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. శ్రీరామ్మూర్తి తన సుదీర్ఘ ప్రయాణంలో విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో పనిచేసి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. వారి శేష జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రీటైర్మెంట్ ఎంపీడీఓలు నరసింహ మూర్తి, శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్ రెడ్డి, చెలుకల రాజు యాదవ్, పెంచాల సతీష్, కుమారస్వామి, రమేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు, తాడిచెర్ల కారోబార్ ఎండి అజ్మత్ అలీ, పంచాయతీరాజ్ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరించాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



మొక్కజొన్న మార్కెట్లో రైతులపై వేసే దాడువై, అమాలి చార్జీలను ప్రభుత్వమే భరించాలని ఎంసిపిఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎంసిపిఐయూ పార్టీ ఆధ్వర్యంలో పాల్గొని రమేష్ మాట్లాడుతూ రైతుల పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండించిన పంటలను కనీస మద్దతు ధర రాక ఆర్థిక సంక్షోభంలో ఉన్నారని ఇలాంటి పరిస్థితులలో ఉన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. పంట పండించిన రైతులు మార్కెట్లో అమ్ముకునే సందర్భంలో అమాలి దాడువై రైతులపై వేయకుండా ఇతర చార్జీలను మార్కెట్ బడ్జెట్ నుంచి భరించి రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే రెగ్యులర్గా కాంటాలు, ట్రాన్స్పోర్ట్ ఎక్కువ మొత్తం చేయాలని, గన్నిసంచులను రైతులకు అందించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, మల్లయ్య, బాలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన సిద్దార్థ గురుకులం విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు లక్ష్యంగా చదువులను కొనసాగించాలన్నారు. ఇంటర్మీడియట్ లోనూ మంచి మార్కులు సాధించే విధంగా ప్రణాళిక చేసుకుని చదువుల్లో రాణించాలని ఆయన సూచించారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన నాంపల్లి అక్షయ, ముద్దనూరు మానస, మేడి సహస్ర ,బొజ్జ సహస్ర, కిరణ్మయిలతోపాటు పలువురి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, డైరెక్టర్ వీరమల్ల మాధవరెడ్డి, ఏవో మోతే ఇంద్రసేనారెడ్డి, మేడ్ రమేష్ గౌడ్. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కందికొండ లోకేష్ 554 మార్కులు సాధించి రెండో ర్యాంకు సాధించారు. అనంతరం విద్యార్థిని శాలువాతో సన్మానం చేశారు. వానరాసి మునీశ్వర్ 529, బత్తుల సంజన 523 మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో 21 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు, అందిస్తారన్నారు. నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్కే.అహ్మద్, మహేష్, జుమ్మిలాల్, కిరణ్కుమార్, విజయలక్ష్మి, సునిత, సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మరిపెడ పీహెచ్సీలో సమీక్షా సమావేశం

**- వడదెబ్బపై అప్రమత్తత అవసరం**

మరిపెడ, ఏప్రిల్ 30:(ప్రభాత వార్త);

మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో చెట్ల నీడన ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో ప్రజారోగ్యానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, పీహెచ్సీలో నమోదైన గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షి ంచాలని సిబ్బందిని ఆదేశించారు. చిన్నారులకు టీకాలు పూర్తి స్థాయిలో వేయడంతో పాటు, గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇచ్చే హెచ్పీవీ (బీశిజు) వ్యాక్సిన్పై మహిళల్లో అవగాహన పెంచాలని సూచించారు. అలాగే ఎన్సీడీ (విదిదీ), టీబీ (గితీ) రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయాన్ని గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించాలని ఏఎన్ఎంలకు సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్ సాగర్, సీహెచ్ఓ కమల, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్, సూపర్వైజర్లు ఆచార్యులు, లక్షి ్మ కుమారి, పల్లె దవాఖాన సిబ్బంది మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు

గణపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త



గణపురం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో. బుధవారం శుద్ధ త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే పూజా కార్యక్రమంలో భాగంగా గ్రామదేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

## నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మే డే వేడుకలు

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా 01.05.2026 ఉదయం 11.00 గంటలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో మే డే వేడుకలు నిర్వహించబడును అని కార్మిక శాఖ అధికారి వి. వినోద తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, సంబంధిత శాఖల ఉన్నత అధికారులు, ఉపాధి కల్పన, ఐటిఐ ప్రిన్సిపల్, జిల్లా అధికారులు పాల్గొనవలసిందిగా కోరారు. మే 1 నుండి మే 10 వరకు మండల స్థాయిలో సంక్షేమ పథకములపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడును తెలిపారు.

## జగ్గుతండ గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యలకు చెక్

**సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ**

బయ్యారం, ప్రభాతవార్త, ఏప్రిల్ 30



జగ్గుతండ గ్రామంలో మిషన్ భగీరథ నీరు అంతరాయం వల్ల గ్రామ ప్రజలకు తాగునీరు ఇబ్బందులను గ్రహించిన సర్పంచ్ బొల్లి జయంతి జయంతి వెంకట కృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో పాలకవర్గం బోరులకు మరమ్మత్తులు చెపించే కార్యక్రమం చేపట్టారు .గురువారం పంచాయతీలో ఐదవ వార్డు,పదో వార్డులో నిరూపయోగంగా ఉన్న బోర్లను రిప్రెషన్ చేయించారు.రాబోయే రోజుల్లో పాలకవర్గం ఆధ్వర్యంలో మిగతా బోర్లను కూడా రిఫ్రెషింగ్ చేయించి వేసవి కాలంలో గ్రామ ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చూస్తామని సర్పంచి బొల్లి జయంతి వెంకటకృష్ణ అన్నారు. వార్డు సభ్యులు స్వాతి,రాఘవేంద్ర,గ్రామ పెద్దలు యువకులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్**



**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్30,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 11 నుండి ప్రారంభమయ్యే స్వీయ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా పౌరసంబందాల శాఖ అధికారి కార్యాలయంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల స్వీయ జనగణన కార్యక్రమాన్ని నిర్వహించగా వారు పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకొని ఐడి పొందారు. ఈ సందర్భంగా జెసి అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక బృందాల, అన్ని వర్గాలు, జిల్లా అధికారులు, వారి సిబ్బంది, పోలీస్ వైద్యఆరోగ్యశాఖ, కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల వారు పాల్గొని వారి వివరాలను నమోదు చేసుకొని ఐడి పొందుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా సమర్పించాలని సూచించారు. ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస రావు, డిఎస్పి తిరుపతిరావు, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ గండి విష్ణుగౌడ్ కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

**మరిపెడ,ఏప్రిల్30,ప్రభాతవార్త:**



మండలంలోని యల్లంపేట గ్రామానికి చెందిన టివి5 రిపోర్టర్ గండి విష్ణుగౌడ్ తల్లి వెంకటమ్మ బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ యల్లంపేట గ్రామానికి చేరుకొని వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గండి విష్ణుగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తిం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వెంకటమ్మ ఒక ఆదర్శ మహిళగా కుటుంబాన్ని ముందుకు నడిపించారని ఆమె మరణం కుటుంబానికి తీరని లోటని పెర్కొన్నారు. గండి విష్ణుగౌడ్ తన జర్నలిజం వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్నారని, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గండి రాధమ్మ, బొడ శ్రీనునాయక్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గండి మహేష్‌గౌడ్, అంబరిష, కసనబోయిన వెంకన్న, ప్రతాప్ రెడ్డి, వెంకట్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గృహహింస, వ్యక్తిగత భద్రతపై షీ టీం అవగాహన

**మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్30,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు షీ టీం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో గృహహింస, వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పర్వతగిరి, సోమ్లతండా గ్రామాల స్వయం సహాయక మహిళా బృందాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గృహహింసకు సంబందించిన చట్టపరమైన అంశాలు, బాధితులు పొందగల సహాయం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అదేవిధంగా షీ టీం హెల్ప్‌లైన్ నెంబర్ 8712656935, డయల్ 100/112, చైల్డ్‌లైన్ నెంబర్ 1098, మహిళ హెల్ప్‌లైన్ నెంబర్ 1091, 118 పిర్యాదు ఎలా ఇవ్వాలనే విషయంపై అవగాహన కల్పించారు. మెప్మా డిఎంసి విజయలక్ష్మి, రిసెర్చ్ పర్సన్స్, మహిళా సహాయక బృందాలు, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.




## పది ఫలితాల్లో మండలంలో ప్రథమస్థానం సాదించిన లావణ్య

**-విద్యార్థినిలను సన్మానించిన సర్పంచ్ ప్రవీణ్‌నాయక్**

**బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మారుతి లావణ్య మండలంలో ప్రథమస్థానం సాదించగా నీలం వర్షిత మండలంలో ఐదవస్థానం సాదించారు. వీరిద్దరిని సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో మరెన్నొ విజయాలు సాదించాలని ఆకాంక్షించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, వార్డు సభ్యులు చల్ల సురేష్, బొమ్మకంటి రాంబాబు, ఈసం స్వరూప, భూక్య శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు జక్కి రఘువీర్, షేక్ నౌరాక్ అలీ, కొండ సంతోష్, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో జారిపడి యువకుడు మృతి

**బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని కాకతీయ నగర్‌లోని విషాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మాదరపు ముత్తయ్య కుమారుడు మాదారపు మల్లికార్జున్(25) బుధవారం రాత్రి సమయంలో బహిర్భుమి కోసం ఇంటి బయటకు వెళ్లాడు. చీకట్లో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోవడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మల్లికార్జున్ మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బయ్యారం ఎస్సై ప్రశాంత్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మక్కల కొనుగోలు తాత్కాలికంగా వాయిదా

**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**



నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలోని మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయవలసిన మక్కజొన్న బస్తాల నిల్వల సమార్థాన్ని మంచి ఉండగా కొనుగోళ్లను తాత్కాలికంగా నిలుపుదల చేసునతన్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయవలసిన మక్కజొన్న బస్తాలు 130,000 నిల్వ ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ యార్డుకు అధికంగా మక్కజొన్నలు వస్తున్నాయని, స్థలం సరిపోకపోవడం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం తదితర కారణాల వల్ల మే 2 నుంచి తిరిగి ప్రకటించే వరకు రైతులు నర్సంపేట మార్కెట్ యార్డుకు మక్కజొన్నలు అమ్మకమునకు తీసుకురావొద్దని సూచించారు.




## పలు శుభకార్యాల్లో పాల్గొన్న బయ్యారం సర్పంచ్

**బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త:**



బయ్యారం, జగ్గుతండ గ్రామ పంచాయతీల్లో పలువురి వివాహా రిసెప్షన్ వేడుకల్లో బయ్యారం సర్పంచ్ శాంతికిషన్‌నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల కేంద్రంలో మాదిరెడ్డి సునిల్‌రెడ్డి వివాహా రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వందించిన సర్పంచ్ అనంతరం జగ్గుతండా పంచాయతీలోని నెహా కన్వెన్షన్ హాల్లో మొటూరి శ్రీకాంత్-శిరీష రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా చెన్నంగుల గడ్డ గ్రామంలో కారం బిక్షం కూమార్తె మమత-నరేష్ పెల్లి వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సర్పంచ్ వెంట మాజీ ఎంపిపి కిషన్‌నాయక్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, నందగిరి భద్రయ్య పాల్గొన్నారు.

## ఇర్ప బాలెశం కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**బయ్యారం,ఏప్రిల్30,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఇర్ప బాలెశం సతీమణి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాతా గణేష్ ఇర్ప జయమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపి వారి కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగుల ఐలయ్య, మండల యూత్ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్‌నాయక్, మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, ఇర్ప రాజేష్, తొట్టి అనిల్, ఇస్లావత్ వీరన్న, బైగల్ల వీరబాబు, లకావత్ మహేష్, కే.మహేష్, తొట్టి హరీష్, మధు, లక్‌పతి పాల్గొన్నారు.

## అమృనాయక్ తండాలో అదనపు ట్రాన్స్‌ఫారం ప్రారంభం

**మరిపెడ,ఏప్రిల్30,ప్రభాతవార్త:**



విద్యుత్‌శాఖ నిర్వహిస్తున్న పొలంబాట కార్యక్రమంలో భాగంగా ఓవర్‌లోడ్ సమస్యతో రైతులు ఇబ్బందులు పడకుండా అదనపు ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ఉండేందుకు ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచుతూ ఈ చర్యలు చేపడుతున్నారు. దీని ద్వారా రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందడంతో పాటు మోటార్లు దెబ్బతినే ప్రమాదం కూడా తగ్గుతుందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మరిపెడ మండలం అమృనాయక్ తండా గ్రామ పంచాయతీలో 15కె.వి అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ డీఈ బి.రవి గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఏడీఈ శ్రీనివాసరావు, ఇంచార్జ్ ఏఈ ఎస్.డి మహ్మద్, వేమన భాస్కర్, విద్యుత్ శాఖ సిబ్బంది, తండా వాసులు పాల్గొన్నారు.

## జ్ఞాన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డును అందుకున్న చెలిమల్ల గణేష్

*నరసింహుల పేట ఏప్రిల్ 30 ప్రభాత వార్త*

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మానవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాలోని




వివిధ మండలాల్లో సామాజిక సేవలు, సామాజిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి వారికి "జ్ఞాన సూర్యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డు"ను అందజేసి అత్యున్నత ప్రతిభ పురస్కారంతో సత్కరించారు. ఇందులో భాగంగా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన చెలిమల్ల గణేష్ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో వివిధ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై, ప్రతిక్షణం ప్రజా సంక్షేమం కోసం కృషి చేసినందుకు ఆయనను "జ్ఞాన సూర్యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డు"తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న సామాజిక కార్యకర్తలను ప్రోత్సహించడం చాలా ముఖ్యమని, డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస రావు, డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్, ఎక్సైజ్ అడిషనల్ ఎస్పి రవి కిరణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ పిరయ్య, పొన్నాల యోగేందర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర బీమా నాయక్, బి సి సంఘం ప్రెసిడెంట్ వేముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## వేలం పాట ద్వారా వెంకన్నకు రూ.865000 లక్షల ఆదాయం

*నర్సింహులపేట,ఏప్రిల్30 ప్రభాతవార్త*

నర్సింహులపేట మండల కేంద్రంలోని ఇంద్ర కీలాద్రి పర్వతంపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన బహిరంగ వేలం పాటలను జిల్లా దేవదాయ శాఖ పరిశీలకురాలు నందనం కవిత, ఈవో



వెంకట్రావు, చైర్మన్ విజయపాల్ రెడ్డి పర్యవేక్షణలో గురువారం నిర్వహించారు. ఆలయ మందిరంలో కొబ్బరికాయలు అమ్ముకోవడానికి మండల కేంద్రానికి చెందిన షేరు గోపి రూ.5,65000 లక్షలకు బహిరంగ వేలంపాటను దక్కించుకున్నారు. తలనీలాల ప్రోగు చేసుకొనుటకు మరియు కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునేటకు గుంటూరు జిల్లాకు చెందిన రామకృష్ణ రూ.300000 లక్షలకు వేలం పాటను దక్కించుకున్నారు. మొత్తానికి వెంకన్న ఆలయానికి రూ.8,650000 లక్షల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మధుసూదన్, గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్గ శేఖర్ తదితరులు ఉన్నారు.

## కపిలగిరి కొండపై కనికరం లేదా .. ..

**గుట్టపైకి ఘాట్ రోడ్డు లేక భక్తుల ఇబ్బందులు..**

**ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చెయ్యండి రామచంద్రా....**

**రేపు శ్రీ యోగానంద లక్ష్మీ నృరసింహ స్వామి కళ్యాణం**

*నర్సింహులపేట,ఏప్రిల్30 ప్రభాతవార్త*

నర్సింహులపేట మండల కేంద్రంలోని కపిలగిరి కొండపై వెలసిన చెంచు లక్షి ్మ, ఆదిలక్షి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయాన్ని కాకతీయుల కంటే ముందే చోళులు పరిపాలించిన సమయంలో శ్రీ కపిల మహాము నేశ్వరుడు అనే ముని కొండపైకి వచ్చి తన తపస్సుతో నరసింహస్వామి సైకత శిల్పాన్ని సృష్టించాడు. అప్పటి నుండి ఆ స్వామి వారి పేరు మీదనే నర్సింహులపేట గ్రామంగా నామకరణం జరిగింది.





స్వామి వారి ఆలయ చరిత్ర కాకతీయుల కంటే ముందే చోళుల కాలంలో నిర్మించిన ఈ దేవాలయం నందు కపిల మహామునీశ్వరుడు తన తపస్సుతో సైకత శిల్పాన్ని సృష్టించాడు. అప్పటి నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తూ ప్రతి యేటా అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలు అతి వైభవ్వేతంగా నిర్వహించబడుతున్నాయి. రేపు స్వామివారి కళ్యాణం 29 నుండి ప్రారంభమైన అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలు, 1న ఎదుర్కోలు తిరు కళ్యాణోత్సవం, 2న బలిహరణ సుదర్శన హోమం, 3న పారువేట(బండ్లు తిరుగుట)4న చివరి రోజున చక్రస్నానం ఏకాంత సేవలతో పరిసమాప్తి జరుగును. గుట్టపైకి రోడ్డు సౌకర్యం లేక భక్తులకు ఇబ్బందులు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో గుట్టపైకి ఎక్కడానికి భక్తుల ఇబ్బందుల ఇబ్బందులను గ్రహించి చైర్మన్ కొత్త రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో దాతల నుండి సేకరించిన విరాళాలతో మెట్ల మార్గాన్ని నిర్మించారు. అప్పుడు భక్తులు బాగానే ఎక్కిన గాని ఇప్పటి పరిస్థితుల్లో అన్ని మెట్లను ఎక్కలేక రాను రాను భక్తుల రద్దీ తగ్గిపోయింది. అభివృద్ధి చేస్తే ఆదరణ పెరుగుతుంది గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రత్యేక నిధులు(ఎస్డిఎఫ్)ల మంజూరుతో టెండర్ పిలిచారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో రద్దయింది. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కూడా (సిఆర్ఆర్) నిధుల మంజూరుకు నివేదికను పంపడం జరిగిందని పంచాయతీరాజ్ ఏఈ సుగుణాకర్ తెలిపారు. స్థానిక అధికార పార్టీ నాయకుల ప్రయత్నంతో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.



## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్**

*నర్సింహులపేట,ఏప్రిల్ 30 ప్రభాత వార్త*

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. గురువారం మండలంలోని పకీరతండా గ్రామానికి చెందిన నేతావత్ సుగుణకు మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గుగులోత్ బాబురావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు పుప్పాల రవీందర్, పెదమాముల యాకయ్య, సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## పదిలో మెరిసిన కవలలు

**హర్షిత 584,హాసిని 581 మార్కులు**

*నర్సింహులపేట,ఏప్రిల్30 ప్రభాతవార్త*

నర్సింహులపేట మండలంలోని కౌసల్యాదేవిపల్లి గ్రామానికి చెందిన కవలలు సోదరీమణులు పదవ తరగతి ఫలితాల్లో అత్యంత ప్రతిభ



కనబరిచారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు గొట్టిముక్కల మోహన్‌రెడ్డికవిత దంపతుల కుమార్తెలైన హర్షిత 584/600, హాసిని 581/600 మార్కులు సాధించి మెరిశారు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణతో సాధన చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తల్లిదండ్రులు తెలిపారు. కవలలు ఇద్దరూ సమానంగా మెరుగైన మార్కులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు స్థానికులు వారిని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

## ప్రభుత్వ పాఠశాలలు బలపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### సర్పంచ్ యాకయ్య

*నర్సింహులపేట,ఏప్రిల్30 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నర్సింహులపేట మండల సర్పంచ్ పెదమాముల యాకయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట కృష్ణరెడ్డి అన్నారు. గురువారం నర్సింహులపేట ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు నందిని, దర్శిని, అనూష వారి తల్లిదండ్రులు అశోక్, రమేష్, బిచ్చులను మేమెంటో, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాకయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట కృష్ణరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సుశిక్షి తులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని అన్నారు. నాణ్యమైన భోజనం ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందవచ్చునని వారు పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి అడ్మిషన్స్ 100శాతం పూర్తయ్యాయని ,ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ కొరకు పాఠశాలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కిషోర్, గోవిందరావు, శ్రీను రఘుపతి, నర్సయ్య విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా సాగిన భద్రకాళి భద్రేశ్వర్ల చివరి రోజు బ్రహ్మోత్సవం

*ఏప్రిల్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత పన్నెండు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహింపబడుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం చక్రతీర్థోత్సవం (చక్రస్నానం), ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం పుష్పయాగంతో సుసంపన్నమయ్యాయి. అమ్మవారికి ఉదయం 0400 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసిన తర్వాత స్నపనవిధి విశేష పూజాదికములు నిర్వహించి, పూర్ణాహుతి నిర్వహించిన పిమ్మట అమ్మవారికి చూర్ణోత్సవం జరిపారు. గురువారం సువాసినీమణులు (ముత్తయిదువలు) అందరూ కలసి జరిపిన చూర్ణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారి అభిషేకానికి పసుపుకొమ్ములు, సుగంద ద్రవ్యాలు అన్నీ ఒకచోట చేర్చి తిరగలిలో వేసి ముత్తయిదువలు విసిరి అమ్మవారికి ఒక పాత్రలో సమర్పించారు. ఈ చూర్ణాన్నే చక్రతీర్ణోత్సవంలో మరియు అమ్మవారికి నలుగు పిండిగా ఉపయోగించి స్నపనం జరుపుతారు. చక్రతీర్థోత్సవం (చక్రస్నానం) ముఖ్య అర్చకులు వెంకటనాగరాజ శర్మ నేతృత్వంలో వేముగంటి సుధాకర్ శర్మ ద్వారా వైభవంగా నిర్వహింప బడింది. దర్శించిన





భక్తులు ఒక దివ్యానుభూతికి లోనయి ఆనంద పరవశులయ్యారు. అనంతరం భేరీతాడనం జరిపి ధ్వజావరోహణం చేశారు. బ్రహ్మోత్సవ నిర్వహణలో అధికారుల, అర్చకుల, భక్తులు లేదా తదితరులెవ్వరివల్లనైనా జ్ఞాతాజ్ఞాతంగా జరిగిన పొరపాట్లు లేదా న్యూనాతరిక్త దోషాలవల్ల సంక్రమించే పాపం తొలగిపోయి బ్రహ్మోత్సవ సంపూర్ణ సాంగత్వం కలిగి భక్తులందరికీ శుభాలు ప్రాప్తింపజేయడానికి శాస్త్రంలో చెప్పబడిన ప్రకారం అమ్మవారికి శతఘటాభిషేకం జరిపి రాత్రి పుష్పయాగం నిర్వహించారు. పుష్పయాగంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. శాస్త్రంలో చెప్పబడిన మేరకు పుష్పయాగంలో అమ్మవారికి అర్చకులు పదిసార్లు జరిపిన దశార్చనారాధన భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించింది. గురువారం ఉదయం దేవాలయములో అమ్మవారి ఊరేగింపు నిమిత్తము తన సొంత ద్రవ్యం కోటి రూపాయల వ్యయంతో వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి గురువారం అడ్వాన్సుగా 45 లక్షల రూపాయలు చెల్లించి ముప్పయి అడుగుల రథం తయారీకి మహారాష్ట్ర నాగపూర్ నుండి తెప్పించిన మేలు రకం టేకు కలపతో శిల్పి గిర్మాజి ప్రవీణ్ చారి ఆధ్వర్యంలో రథం తయారీకి దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, జారతి వెంకటేశ్వర్లు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, మూగా శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూజలు నిర్వహించి పని ప్రారంబి.ంచారు. ఆలయ సహాయ కమీషనర్ !! ఈ.ఓ రామల సునీత మాట్లాడుతూ శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అధికార, అనధికార ప్రముఖులు, దాతలు, భక్తులు, కులసంఘాలు ముఖ్యంగా ఎలక్ట్రానికి మరియు ప్రింట్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు.



## వికాస తరంగిణి విష్ణు నామ పారాయణం

*గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

గూడూరులోని శ్రీ లక్ష్మీ ృ నారాయణ స్వామి ఆలయంలో వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ కార్యక్రమం నిర్వహించారు.



లక్ష్మీ ృనారాయణ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ విషయం తెలుసుకున్న వికాస తరంగిణి బృందం ఆరోజు ఉదయం నర్సంపేట నుండి లక్ష్మీ ృనారాయణ స్వామి వారి ఆలయానికి చేరుకుని తొలత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు పూజలు జరిపించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణాన్ని కొనసాగించారు. వికాస తరంగిణి నర్సంపేట శాఖ కార్యదర్శి దాస్యం రంగనాథ స్వామి ఆధ్వర్యంలో కన్వీనర్ డాక్టర్ చామర్తి నందాకిశోర్, కోశాధికారి మెరుగోజు రేణుక, చల్ల వెంకట్ రెడ్డి, శోభారాణి, రాధిక, సాయి శ్రీనివాస్, సరిత, జ్యోతి, ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవ వేడుకకు శ్రీకారంముగిసిన అధ్యయనోత్సవాలు

*గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

గూడూరు లోని శ్రీ లక్ష్మీ ృ నారాయణ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల సందడి కొనసాగుతున్నది. ఏప్రిల్ 27న వైశాఖ



శుద్ధ ఏకాదశి రోజున అధ్యయనోత్సవాలతో ఈ వేడుకలకు శ్రీకారం చుట్టగా మూడు రోజులపాటు ద్రావిడ దివ్య ప్రబంధ పారాయణ కార్యక్రమాన్ని అర్చకులు కొనసాగించగా గురువారం మధ్యాహ్నం వరకు అధ్యయనోత్సవాలు పూర్తి చేశారు. కాగా అదే రోజు రాత్రి నుండి బ్రహ్మోత్సవ వేడుకకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తొలుత మంగళ వాయిద్యాల మధ్య పల్లకి ఊరేగింపు ద్వారా స్థానిక పాకాల వాగు సమీపం నుండి పుట్టబంగారాన్ని ఆలయానికి తరలించారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో విశ్వక్సేనారాధన వేడుక పూర్తి చేసి ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో అంకుర పూజ, అగ్ని ప్రతిష్ట, హోమం నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచకంగా దేవతా ఆవాహన, ధ్వజస్తంభం వద్ద ధ్వజారోహణ చేపట్టి గరుడ ముద్ద వేడుక నిర్వహించారు. అనంతరం పల్లకి వాహన సేవ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, ఆలయ అర్చకులు వేణుగోపాల ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చక బృందం ఈ వేడుకలను నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.






## ఎస్ ఐ ని కలిసిన బిజెపి నాయకులు

*గంగారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*



గంగారం ఎస్ఐగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావు ను బిజెపి మండల కమిటీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మనించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జనగాం వెంక్కన్న, శివరాం నాయక్, ఈక నరేష్,బొల్లి సుధాకర్, మోకాళ్ళ సమ్మయ్య, మూడిగా సందీప్, కత్తీ కాంతారావు పాల్గొన్నారు.

## గూడూరులో హనుమాన్ శోభాయాత్ర

*గూడూరు ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో గురువారం గూడూరు పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. గూడూరు లో



జరుగుతున్న శ్రీ లక్ష్మీ ృ నారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా హనుమాన్ దీక్షలో ఉన్న భక్తులు ఈ ప్రత్యేక శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని అలంకరించి లక్ష్మీ ృనారాయణ స్వామి ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా రథయాత్ర నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హనుమాన్ స్వాములు ఊరేగింపు ఆద్యంతం శ్రీరామ, ఆంజనేయ భక్తి భజన పాటలు, నృత్యాలతో హోరెత్తించారు. ఊరేగింపులో ఇంటింటికి ఆంజనేయస్వామికి భక్తులు మంగళహారతులు పట్టారు. ఈ శోభాయాత్రలో హనుమాన్ గురుస్వాములు, దీక్షా స్వాములు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న నవీన్

*గూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త*

ఎంఆర్పిఎస్టిఎస్ మండల అధ్యక్షుడు భాషిపాక నవీన్ కుమార్ హ్యూమన్ రైట్స్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. బుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హ్యూమన్ రైట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నవీన్ కుమార్ సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలలో బాగంగా వివిధ సంఘాలలో పని చేస్తూ సమాజానికి అండగా నిలుస్తూ అంబేద్కర్, పూలే, బుద్ధ ఆశయాల సాధన కోసం పని చేస్తున్న నాయకులను గుర్తించి సన్మానించి సత్కరించారు. అందులో భాగంగా బాషిపాక నవీన్ కుమార్ ను సన్మానించి అవార్డ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఉప్పరపల్లి పాఠశాల జిల్లాలోనే ఆదర్శం

**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

**చెన్నారావుపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అన్నారు. గురువారం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో చిల్డ్రన్స్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా బాల పంచాయతీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పార్లమెంట్ విధానాన్ని అనుకరించి చర్చలు,




వివిధ సమస్యలపై అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతులను ప్రదర్శించారు. వివిధ రకాల సమస్యలను గురించి ప్రస్తావించారు. వాటికి పరిష్కార మార్గాలను వెతికారు. లీడర్లుగా ఎదిగేందుకు దోహదమయ్యే అంశాలను గురించి చర్చించారు. 15 మంది విద్యార్థులతో బాల పంచాయతీ నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన ముఖ్య అతిథులు, చిన్న వయస్సులోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి డాక్టర్ బాలకృష్ణ, తాసిల్దార్, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తేజావత్ జయ, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఊరట ఇచ్చిన న్యాయస్థానం

**-16 సంవత్సరాల సుదీర్ఘ విచారణకు నేటి తో తెర**

**వరంగల్ లీగల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, నాటి ఉద్యమ అవసరాల కోసం చేపట్టిన రైలు రోఖోలో పాల్గొన్నారంటూ రైల్వే పోలీసులు నమోదు చేసిన కేసులో 13 మంది ఉద్యమకారులపై మోపిన అభియోగాలను కొట్టివేస్తూ హనుమకొండ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గండు రామలింగం గురువారం తీర్పు ఇచ్చారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే 28 మే 2010 రోజు రాత్రి సమయంలో నెక్కొండ ఇంటికన్నె మార్గంలోని రైల్వే లైన్ పై పెద్ద పెద్ద చెట్లను కొట్టివేయడమే కాక రైలు పట్టాలకు సంబంధించిన క్లిప్పులను తీసివేసి రైలు నడవకుండా చేశారన్న అభియోగంతో నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామానికి చెందిన 12 మంది ఉద్యమకారులతోపాటు అప్పటి



నర్సంపేట పొలిటికల్ జేఏసీ చైర్మన్ సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ పై వరంగల్ రైల్వే పోలీస్ విభాగం రైల్వే యాక్ట్ లోని 147, 150 సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి ఉద్యమకారులను జైలుకు తరలించారు. రైల్వే సెక్షన్ ఇంజనీర్ రుక్మాంగద నాయుడు ఇచ్చిన ఫిర్యాదు పై అప్పటి వరంగల్ రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ చైతన్య చందర్ వీరిపై కేసు నమోదు చేశారు. అప్పటి రైల్వే పోలీస్ డీఎస్పి దక్షిణామూర్తి కేసు దర్యాప్తు చేసి రైల్వే కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేశారు. కాజీపేట లోని రైల్వే కోర్టులో ఈ కేసులో ఉన్న ఉద్యమకారులు గుంటుక సోమయ్య, అంబటి శ్రీనివాస్, మాదాసు యాకయ్య, మాదాసు రవి, మాసం వెంకన్న, తాత సుధాకర్, సూరం రమేష్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి , గాజుల కృష్ణ, ఆకుల ఉప్పలయ్య, సముద్రాల కనకయ్య, కోరుకొండ యాకయ్య, దంతాల రవి లు ఎనిమిది సంవత్సరాలపాటు విచారణ కు హాజరయ్యారు. అనంతరం ఈ కేసు హనుమకొండలోని ప్రిన్సిపల్ సబ్ కోర్టుకు బదిలీ కావడంతో అక్కడికి కూడా 8 సంవత్సరపాటు విచారణ ఎదుర్కొన్నారు, సాక్షా ధారాలు పరిశీలించిన న్యాయమూర్తి గుండు రామలింగం ఈ కేసులో బలమైన సాక్షాలతో నేరాన్ని రుజువు పర్చడలో రైల్వే పోలీసులు విఫలమయ్యారని భావిస్తూ 16 సంవత్సరాలు కొనసాగిన కేసును గురువారం కొట్టి వేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలకు తెగించి ఉద్యమంలో పాల్గొని అనేకమైన కేసులో జైలు పాలై ఆర్థికంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న వారందరిని తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి తగిన ప్రోత్సాహకాలు కల్పించాలని కోరుతున్నామన్నారు.



# మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్ద పనులు వేగవంతం చేయండి

**ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జా**

**మహదేవపూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ (లక్ష్మీ ), అన్నారం (సరస్వతి) బ్యారేజీలను రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోర్ హోల్స్ పనుల పురోగతిపై సమీక్ష జరిపిన కార్యదర్శి, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి సాంకేతిక పరిశీలన పనులను శుక్రవారం నుండి వేగవంతం చేయాలని ఆదేశించారు. డ్రిల్లింగ్ పనులు గట్టి శిలా పొర వరకు కొనసాగించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సిబ్బంది వసతి, నిరంతర విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ రమేష్ కుమార్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఈఈలు తిరుపతిరావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలు మన దగ్గరికి వస్తున్నాయి..!

**- ప్రొఫెసర్ సుంకరి జ్యోతి**

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**




హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని ఉద్యోగ కల్పన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీ మ్యాట్రిక్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉద్యోగ భర్తీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ హైదరాబాదులోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలు మన కళాశాలకు వచ్చి ఉద్యోగ భర్తీ కోసం డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటువంటి అవకాశాన్ని కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ఇంటర్వ్యూలలో ధైర్యంగా పాల్గొనడం ద్వారా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉద్యోగ కల్పన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ జితేందర్, డాక్టర్ సరిత, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ కల్పత కేంద్రం నిర్వహించిన రాతపరీక్షకు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# శాసనమండలిని రద్దు చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న దృష్ట్యా ఆర్థిక క్రమశిక్షణలో భాగంగా శాసనమండలిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుల విధానాన్ని రద్దు చేయడమే కాదు శాసనసభ్యుల జీతాలను కూడా తగ్గించాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి కి సూచించారు. దేశంలో కేవలం ఆరు రాష్ట్రాలలో మాత్రమే శాసనమండలి ఉన్నది కానీ తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రాలకి శాసనమండలి, ప్రభుత్వ సలహాదారులు లాంటి వ్యవస్థల వలన రాష్ట్ర ఖజానాపై పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడుతుంది అలాగే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఒక్కొక్క శాసనసభ్యుడికి శాసనమండలి సభ్యుడికి 2.75 లక్షల రూపాయల వేతనాలు ఎందుకు చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. శాసనమండలి, ప్రభుత్వ సలహాదారుల పదవులు రాజకీయ పునరావాస కేంద్రాలుగాను ఆర్థిక భారంగాను మారినాయి కాబట్టి ఆ రెండు వ్యవస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం రెండు కలిసి దరిదాపు పదిలక్షల కోట్ల రూపాయలకి పైగాఅప్పులు చేశాయి కాబట్టి రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల నుండి గట్టెక్కించడానికి మండలి, సలహాదారుల వ్యవస్థలను రద్దు చేయడంతో పాటు శాసనసభ్యులు జీతాలను తగ్గిస్తే రాష్ట్రంలో మహాలక్ష్మీ గ్యారెంటీని వృద్ధుల పెన్షన్ పెంపు లాంటి పథకాలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయగలుగుతారని అభిప్రాయపడ్డారు.

# ప్రతీవ్యక్తి కోరుకునేది సంతృప్తికరమైన జీవనం

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

ఉద్యోగ విరమణ అనంతరం ప్రతీవ్యక్తి కోరుకునేది సంతృప్తికరమైన జీవనమని" విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగ ఆచార్యులు, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల సంచాలకులు ఆచార్య కె.అయిలయ్య పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులవిభాగంలో సూపరింటెండెంట్‌గా సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్.రాజును గురువారం ఉదయం సంచాలకుల కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ హబీబుద్దీన్, ఆడిట్ ఆఫీసర్, డిప్యూటీ రిజిస్ట్రార్ లింగంపల్లి రాము పాల్గొన్నారు. శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య అయిలయ్య మాట్లాడుతూ ఉద్యోగ జీవితం అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. మంచి ఆలోచనలతో జీవిస్తే ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ ఆర్. శ్రీలతాదేవి, పర్యవేక్షకులు ఎం.భాస్కర్, ఎస్.కృష్ణమూర్తి, ఆర్.ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్లు ఎస్.మహర్షి, జి.రాజు, రాములు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**కల్పనా సునీల్ నాయక్**

**బయ్యారం, ప్రభాతవార్త, ఏప్రిల్ 30**



నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ కు బయ్యారం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కల్పనా సునీల్ నాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్పనా సునీల్ నాయక్ మాట్లాడుతూ నవతరం నాయకురాలు, ప్రజల మనసులు గెలుచుకున్న జన హృదయ నేత, జనం మెచ్చిన నేత జనం కోసం తపించే నేత ప్రజలు మెచ్చిన నాయకురాలు హరిప్రియ నాయక్ నాయకత్వంలో ఇల్లందు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, మీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షి స్తున్నానని అన్నారు.

## రైతన్నలకు తీపి కబురు

**ఆన్‌లైన్ ట్రక్ షీట్, జీపీఎస్ విధానం రద్దు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్..**

**కమలాపూర్: ప్రభాతవార్త.**

ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ట్రక్ షీట్, జీపీఎస్ విధానాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు, అందరు కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రైతుల కష్టాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. రైతులకు ఇబ్బందిగా మారిన ఈ కొత్త విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, విక్రయాలు సులభంగా జరిగేలా మాన్యువల్ ట్రక్ షీట్ విధానాన్ని మళ్లీ అమలులోకి తెచ్చింది. జీపీఎస్ నిబంధనను కూడా పూర్తిగా ఎత్తివేసింది. "రైతే రాజు" అని నమ్మే ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి సమస్యను పరిష్కరించింది. ఇకపై ధాన్యం విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని పాత విధానాన్ని పునరుద్ధరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ తరపున, రైతుల పక్షాన మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు



## బి.ఎస్.పి పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షునిగా కందుకూరి.శశిధర

**ఏప్రిల్30(ప్రభాతవార్త)కాజిపేట్**

బహుజన,కులాలవెనుకబాటుతనానికి,గులాంగిరికి,కారణమైన,కుల,వ్యవస్థను,మార్చకుండా"కులంపునాదులప ౹ా ఒక జాతిని గాని నీతిని,నిర్మంచలేము"అని చెప్పిన బాబా సాహెబ్ అంబేద్కర్ మాటలు ఎస్సీ, ఎస్టీ,బీసీ,మత మైనారిటీల విముక్తి పోరాటాలకు చుక్కాని.వ ఃహాత్మా,జ్యోతిబాపూలే,బాబా సాహెబ్‌డా,బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనా విధానంలో డా,బి.ఆర్.అంబేద్కర్ చే రూపొందించబడిన సామాజిక పరివర్తన ఆర్యమ రథాన్ని ముందుకు తీసుక వెళ్ళీ వేలాది సంవత్సరాలుగా కనీస మానవ హక్కులు కూడా నోచుకోని బహుజన కులాలను ఐక్యం చేసి వారిని ఈ దేశానికి పాలకులను చెయ్యడం సమతా సమాజ నిర్మాణమే లక్ష,కష్టంగా మాన్యవర్ కాన్షీరాం ఏప్రిల్ 14,1984 బహుజన్ సమాజ్ పార్టీ (బీ.ఎస్.పి)నిస్థాపించారు.సమాజాంలోని ప్రతి విధానం"సర్వజన్ హితాయ,సర్వజన్,సుఖాయ"ఆధారంగా,"బ్రాహ్మణ,క్షత్రీయ, వైశ్య కులాలతో పాటు బహుజన కులాలు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం అదికారంలో వాటాలు పొందే కార్యక్రమాన్ని ఒక బీ.ఎస్.పి మాత్రమేతీసుకుంది.బహుజన సమాజానికి నాయకత్వం లేకపోవడమే మన ఓటములకు కారణం. నాయకత్వ లోపం వలనే మన లక్ష్యాన్ని సాదించలేక పోయాం"అని చెప్పిన



మాన్యవార్ కాన్షీరామ్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని నా వంతు బాధ్యతగా బహుజన ఉద్యమాన్ని నా ప్రాంతంలో బలోపేతం చెయ్యడానికి ముందుకు వచ్చిన, నాపై ఉంచిన నమ్మకానికి జోనల్ చీఫ్ కో ఆర్డినేటర్,దాగిళ్ళ.దయానందరావు చేతుల మీదగా నియామక పత్రంఅందజేశారు.కాజీపేట్ డీజిల్ కాలనీ చెందిన,కందుకూరి.శశిధర ని పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షునిగా,నియమించినట్లు.బహుజన్ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల.ప్రశాంత్,తెలిపారు.కందుకూరి.శశిధర మాట్లాడుతూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల.ప్రశాంత్ కిహృదయపూర్వక,కృతజ్ఞతలు.పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడిగా నాకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో, సమర్థంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను

## పూడుకుపోయిన డ్రైన్ శుభ్రం

**పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త**

)పట్టణంలోని 15.వ వార్డు డ్రైనేజీ చాలా కాలంగా పూడుకుపోయి, మురుగునీరు సరిగ్గా దిగక, అపరిశుభ్రంగా ఉంది, దీనితో ఈగలు దోమలు, దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. దీనితో 15వ వార్డులోమంగళవారం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకట్ రెడ్డి స్వయంగా దగ్గరుండి శానిటేషన్ సిబ్బందితో డ్రైనేజీని పూర్తిగా చెత్తను తొలగించి శుభ్రపరిచారు. శాని టరీ సిబ్బంది డ్రైనేజీ శుభ్రపరచడంతో సమస్య పరిష్కారమైంది. ఎప్పటినుండవు ఉన్న సమస్య పరిష్కారం కావడం పట్ల పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇళ్ళలతోపాటు వ్యాపార సముదాయాల నుంచి ఉత్ప త్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తలుగా వేరుచేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలన్నారు. అదేవిధంగా మురుగు నీటి కాలువలో రోడ్లపై బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యరాదన్నారు. ఇళ్ల పరిస రాలలో ఎక్కడ కూడా అనవసరపు నీటి నిలువలు లేకుండా చూసుకోవాల న్నారు.



వాటర్ ట్యాంకులు, కూలర్లలో ఎప్పటికప్పుడు నీటిని మారుస్తూ శుభ్రం గా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎండాకాలం దృష్ట్యా నీటిని అన వసరంగా వృథా చేయకుండా అవసరం మేరకు పొదుపుగా వాడుకోవాలని నీటి సమస్యలు ఏర్పడకుండా చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం వార్డు ప్రజ లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జవాన్ కిషోర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## పది ఫలితాల్లో ప్రతిభను చాటిన పేదింటి బిడ్డలు

**ఐనవోలు,ప్రభాతవార్త**



మండలంలోని కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు కంజర్ల భవ్య శ్రీ, 534, మహమ్మద్ సమ్రీన్ 493 పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు పొంది స్కూల్ టాపర్లుగా నిలిచారు. సమాచారం అందుకున్న స్థానిక సర్పంచ్ తో పాటు గ్రామ ప్రముఖులు, బంధుమి త్రులు కంజర్ల భవ్య శ్రీ, మహమ్మద్ సమ్రీన్ లతో పాటు వారి తల్లిదండ్రులను గురువులను గ్రామస్తులు గురువారం గ్రామపంచాయతీ కార్యాల యంలో అభినందించి శాలువాలతో ఘనంగా సత్క రించారు. నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బర్ల వాణి రవికు మార్ మాట్లా డుతూ నిరుపేద కుటుంబానికి చెందిన భవ్య శ్రీ పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు సాధించి టీజీ ఎస్ డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల ద్వితీయ స్థానాన్ని కైవసం చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామకృష్ణ, సెక్రెటరీ వెంకటేష్. మాజీ సర్పంచ్ పడిదల సమ్మరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుండపు సుభద్ర, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ వార్డ్ నెంబర్ బర్ల నవీన్, మాజీ వార్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## ఖరీఫ్ సాగుకు రైతుల సమాయత్త అవగాహన

**పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త )**

పరకాల మండలం పోచారం గ్రామంలో ఖరీఫ్ సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ కళాశాల, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో"రైతు ముంగిట శాస్త్రవేత్తలు" పేరుతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సేద్య పరిజ్ఞాన శాస్త్రవేత్త ఎ. సతీష్ మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించి అవసరానికి అనుగుణంగా వినియోగించాలని, నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పచ్చి ఎరువుల ప్రాముఖ్యత, సాగునీటి ఆదా పద్ధతులు, పంట మార్పిడి అవసరంపై వివరించారు.వృక్ష వ్యాధి శాస్త్రవేత్త యశస్వినీ మాట్లాడుతూ పంటలలో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, జీవ నియంత్రణ పద్ధతులు మరియు వాటి ద్వారా పర్యావరణానికి కలిగే లాభాలను రైతులకు వివరించారు.పరకాల మండల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీనివాస్ రావు ఎరువుల యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ చర్యలు, విత్తనాల లభ్యత, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బి. రాజయ్య, పోచారం గ్రామ సర్పంచ్ మధుకర్, ఉప సర్పంచ్ కొలపాక చందు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతానికి సహకరించాలి



**పరకాల ఏప్రిల్ 30 (ప్రభాత వార్త**

)ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వేగవంతానికి రాజకీయ పార్టీలు సహకరిం చాలని పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ నారాయణ అన్నారు. గురువారం ఆర్డిఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహిం చిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చేయడం, మరణించిన వారి, డూప్లికేట్ పేర్లు తొల గించడం, చిరునామా మారిన ఓటర్ల వివరాలు సరి చేయడం, కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్చడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమన్నారు. సమావే శంలో తహ సీల్దార్ విజయలక్ష్మి ౼్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**కాజీపేట్ మండల్ 30 ఏప్రిల్**



2026విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పేర్కొన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని తొమ్మిది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బాలుర విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకం గాఅభినందించారు.మడికొండ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల,పాఠశాలకు చెందిన విద్యార్థిని కె. అలేఖ్య 571 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం సాధించగా, కలెక్టర్ ఆమెకు శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల పదో తరగతి ఫలితాలు, ఉత్తీర్ణత శాతం వంటి వివరాలను జిల్లా సమన్వయ అధికారి,ఉమామహేశ్వరి పాఠశాలల ప్రిన్సిపాల్‌లు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, ఇదే ఉత్సాహంతో మరింత ఉన్నత లక్ష్యాలను,సాధించాలని,సూచించారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## 63వ డివిజన్ లో నూతన చెత్త ట్రాక్టర్ మంజూరు

**కాజీపేట్ మండల్ 30 ఏప్రిల్**

2026హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 63వ డివిజన్ లో నూతన చెత్త ట్రాక్టర్ మంజూరు చేశారు.ఈ సందర్భంగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి మాట్లాడుతూ డివిజన్లో సానిటరీ సిబ్బంది తక్కువ కావడంతో రోజుకు రెండు ట్రిప్పులు ట్రాక్టర్ రాంపూర్ డంపుకు తరలిస్తుంటారు.తరచుగా ట్రాక్టర్ మరమ్మతు కావడంతో ఈ సమస్యను కార్పొరేటర్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గశాసనసభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి కి తెలియజేయడంతో వెంటనే జి.డబ్ల్యూ.ఎం.సి నగర మేయర్ గుండు సుధారాణి కి సమాచారం అందించిన వెంటనే 63 డివిజన్ కి కొత్త ట్రాక్టర్ మంజూరు చేశారు. డి.ఎం.హెచ్,రాజి రెడ్డి కికార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్,మహమ్మద్ షబ్బీర్,మమ్మద్ షాకీర్ బొట్టు వసంత్ సానిటరీ ఇన్స్పెక్టర్, రవీందర్ కరుణాకర్,జవాన్లు సురేందర్,రాజా వర్ధన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కమలాపూర్‌లో ఎక్సైజ్ శాఖ టార్గెట్ దాడులు

సిండికేట్‌కు కొమ్ముకాస్తున్నారా?..

.గూడూరు, మల్రిపల్లిగూడెం వ్యాపారులపైనే ఎక్సైజ్ కన్నెర్ర

: సిండికేట్ కుట్ర కోణమా?.

.చట్టం అందరికీ సమానం కాదా?:

కమలాపూర్‌లో ఎక్సైజ్ పక్షపాత ధోరణి..

హాజరు నోటీసులతో భయాందోళన:

..కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్:హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో ఎక్సైజ్ శాఖ ఇటీవల చేపట్టిన దాడులు తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యంగా గూడూరు, మల్రిపల్లిగూడెం గ్రామాల్లోని బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి, యజమానులకు హనుమకొండ ఎక్సైజ్ కార్యాలయానికి హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ దాడుల వెనుక వైన్స్ సిండికేట్ ఒత్తిడి ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలంలోని ఆరు మద్యం దుకాణాలు సిండికేట్‌గా ఏర్పడి గ్రామాలను తమలో తాము పంచుకుని వ్యాపారం చేస్తున్నాయని, బీర్‌పై 20 రూపాయలు, క్వార్టర్‌పై 15 రూపాయలు ఎంఆర్‌పీకి అదనంగా వసూలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ సిండికేట్ ఏర్పాటులో ఎక్సైజ్ శాఖకు చెందిన ఒక అధికారి పాత్ర కూడా ఉందనే విమర్శలు ఉన్నాయి.అయితే ఈ వ్యవహారం మలుపు తిరిగింది ఇటీవలే. మండలంలోని ఒక వైన్స్ యజమాని సిండికేట్‌కు భిన్నంగా వ్యవహరిస్తూ ఎంఆర్‌పీ ధరలకే మద్యం సరఫరా చేయడం ప్రారంభించాడు. దీంతో గూడూరు, మల్రిపల్లిగూడెం బెల్ట్ షాపుల యజమానులు ఆ వైన్స్ నుంచి మద్యం తెచ్చుకుని స్వల్ప లాభంతో, విక్రయాలు చేపట్టారు. ప్రజలకు తక్కువ ధరకు మద్యం అందడంతో ఆ షాపులకు గిరాకీ పెరిగింది. ఇది సిండికేట్‌కు



మింగుడు పడలేదు. తమ అధిక లాభాలకు గండి పడుతుందని భావించిన మిగతా వైన్స్ యజమానులు ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెచ్చారని, ఫలితంగానే ఎంఆర్‌పీకి అమ్ముతున్న గూడూరు, మల్రిపల్లిగూడెం షాపులపై దాడులు జరిగాయని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. "ఇన్నాళ్లూ అధిక ధరలకు అమ్మినప్పుడు పట్టించుకోని అధికారులు, ఎంఆర్‌పీకి అమ్మడం మొదలుపెట్టగానే దాడులు చేయడం ఏంటి? అధిక ధరలకు అమ్మితే తప్పు లేదు, ఎంఆర్‌పీకి తెచ్చి స్వల్ప లాభంతో అమ్మితే కేసులా?" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బెల్ట్ షాపులు చట్టవిరుద్ధమే అయితే మండల వ్యాప్తంగా ఉన్న అన్ని షాపులపై ఒకేలా చర్యలు తీసుకోవాలి. కానీ ఎంపిక చేసిన రెండు గ్రామాలపైనే దృష్టి పెట్టడం, సిండికేట్‌కు లొంగి ఉన్న షాపులను వదిలేయడం వెనుక ఆంతర్యం ఏమిటో ఎక్సైజ్ శాఖ చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. "దొంగలను వదిలేసి అమాయకులను వేధించినట్టు" ఉంది ఎక్సైజ్ శాఖ తీరు అని మండిపడుతున్నారు.ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, సిండికేట్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఎక్సైజ్ శాఖ సిండికేట్‌కు కొమ్ముకాస్తోందనే అపవాదును మూటగట్టుకోక తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి

## విద్యార్థినికి ఎస్ఎస్సి కేజీబీవీలో మంచి మార్కులు సాధించినందుకు సత్కరించిన గ్రామ పెద్దలు

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 30

కిర్త నిహారిక 518/600 మార్కులతోకేజీబీవీ తారీగొప్పుల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం మండల టాపర్ గా రావడం జరిగిందిపదో తరగతిలో 518/600 మార్కులతో మండల టాపర్‌గా అద్భుత విజయాన్ని సాధించిన నకిర్త నిహారిక హృదయపూర్వక శుభాకాంక్షలు!మీ కృషి, పట్టుదల మరియు ప్రతిభ ఈ గొప్ప విజయానికి కారణం. మీరు సాధించిన ఈ గౌరవం మీ కుటుంబానికి, గురువులకు, పాఠశాలకు గర్వకారణంఇలాగే భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము!పదో తరగతిలో మండల్ టాపర్‌గా అద్భుత విజయాన్ని సాధించినకిర్త నిహారిక గ్రామ పెద్దలు మరియు గ్రామ



ముఖ్య నాయకులు కలిసి నకిర్త నిహారిక గారికి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఆదర్శ యూత్ నాయకులు పాల్గొనడం జరిగింది.ఆమె సాధించిన విజయాన్ని గుర్తించి ఇలాంటి గౌరవం ఇవ్వడం గర్వకారణం. ఈ సన్మానం ఆమెకు మరింత ప్రేరణగా మారి, భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలు సాధించాలని కోరుకుంటున్నాము

## అబద్ధపు ప్రచారాలతో రిటైర్డ్ ఉద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

ఏప్రిల్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:అబద్ధపు ప్రచారాలతో రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తుందని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందుకూరి దేవదాస్ అన్నారు. గురువారం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాధిత పెన్షనర్లు టి.రఘువీర్ అధ్యక్షతన హనుమకొండలోని ఏకశిలా పార్కులో సమావేశమైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి దేవదాసు మాట్లాడుతూ మార్చి 2024 నుండి మార్చి 2026 వరకు రిటైర్డ్ అయిన రిటైర్డ్ ఉద్యోగులకు ఏప్రిల్ నెలలో ప్రభుత్వము పెండింగ్ బకాయిల కింద 1000 కోట్లు విడుదల చేశామని, ఆ 1000 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించామని ఒక గ్లోబల్ ప్రచారాన్ని ప్రభుత్వము చేసుకుంటున్నది. ప్రభుత్వము నిన్న వెయ్యి కోట్లు రిటైర్డ్ ఉద్యోగుల జిపిఎఫ్ అక్టోబర్ 2025 వరకు జిపిఎఫ్ చెక్కు అయినవారికి చెల్లించామని ఒక అసత్య ప్రచారాన్ని అన్ని ప్రధాన పేపర్లలో మరియు మీడియా సంస్థలలో ప్రచారం చేసుకుంటున్నది. అది అవాస్తవం, అబద్ధం. అబద్ధపు ప్రచారాలతో రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తున్నదని, ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుకూరి దేవదాసు అన్నారు. 1000 కోట్లు ఎవరెవరికి చెల్లించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1000 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించామని చెప్పుకుంటున్నది. ఈ విధంగా ప్రభుత్వము అబద్దాలతో కాలం వెళ్లవచ్చుతున్నది దానికి కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ప్రచారం చేస్తున్నారు. నీతి, నిజాయితీ గల సంఘ నాయకులు ఎవరు కూడా ఆ విధంగా ప్రచారం చేయరు. దీనిని మార్చి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు రిటైర్డ్ అయి అక్టోబర్ 2025 వరకు జిపిఎఫ్ చెక్కు సబ్మిట్ చేసిన వారికి ఇంతవరకు వారి బ్యాంక్ అకౌంట్ లో జిపిఎఫ్ జమ కాని వారు ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన బాధ్యత మనపై ఉన్నది. జిపిఎఫ్ ప్రతి ఉద్యోగి తన బేసిక్ ఫే లో ఆరు శాతం చొప్పున ప్రతినెల పొదుపు చేసుకుంటారు. అలాంటి మేము దాచుకున్న మా యొక్క జిపిఎఫ్ నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించి రెండు సంవత్సరాలైనా చెల్లించకపోవడం దారుణమని అన్నారు. వివిధ జిల్లాలలో 2025 ఫిబ్రవరి నుండి అక్టోబర్ 2025 వరకు జిపిఎఫ్ చెక్ సబ్మిట్ చేసిన వారికి చాలామందికి జిపిఎఫ్ అమోంటు వారి అకౌంట్లో జమ కాలేదు. ఇలా చాలామంది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. కానీ ప్రభుత్వం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను, ఛానల్ వాళ్ళను ఉపయోగించుకొని 1000 కోట్లు రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించామని తప్పుడు సమాచారాన్ని గ్లోబల్ లెవెల్లో ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిలో రిటైర్డ్ ఉద్యోగులకు జిపిఎఫ్ డబ్బులు చెల్లించామని ప్రచారం చేస్తోందన్నారు. ..ఇప్పటికైనా ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులపట్ల మానవతా దృక్పథంతో మాకు న్యాయంగా రావలసిన రిటైర్మెంట్ బకాయిలన్నింటినీ ఏక మొత్తంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాధిత పెన్షనర్లు టి.రఘువీర్,పి. సాల్మన్, పిట్ట సాంబయ్య, ఆర్. చంద్రమౌళి, కె.కనకతార, సదా మోహన్,బి. బాబు,ఎ.ఆర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుదాస్, స్వామి తదితరులు 20 మంది పాల్గొన్నారు



## ఫాదర్ గంగారపు భాస్కర్‌కు ఘన సన్మానం

ధర్మసాగర్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)



:కరుణాపురంలోని మిల్హిల్ హౌస్ రెక్టర్ ఫాదర్ గంగారపు భాస్కర్ 14వ ఆర్డినేషన్ దినోత్సవం ఏప్రిల్ 21 ని పురస్కరించుకొని గంగారపు ఆదామ్ శాంతమ్మ ఫౌండేషన్ (జి.ఏ.ఎస్.ఎఫ్) వ్యవస్థాపకుడు గంగారపు అజయ్ ఆదాం,వారి మిత్ర బృందం కలిసి బుధవారం ఏప్రిల్ 29వ తేదీన ఫాదర్ భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పొలుమారి ప్రపుల్ల కుమార్ (వార్త), గంగారపు సుధాకర్ (ఆంధ్రజ్యోతి) పాల్గొని ఫాదర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఫాదర్ భాస్కర్ సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షి ంచారు

## పేరుకే సర్పంచ్ పెత్తనం అంతా పుత్ర రత్నం ది వత్తాసు పలుకుతున్న పంచాయతీ కార్యదర్శి

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 29





రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ గా ఎన్నికైన రాపాక పద్మ బ్రహ్మచారి గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా సర్పంచ్ గారి పుత్రుడు రాపాక ప్రశాంత్ పెత్తనం ఏంది అని తోటి పాలకవర్గం ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు విమర్శిస్తున్నారు. సర్పంచ్ కుమారునితో కలిసి పంచాయతీ కార్యదర్శి వత్తాసు పలకడం ఇది మంచి పద్ధతి కాదని, పంచాయతీ పాలకవర్గం ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. గతంలో గ్రామపంచాయతీలో సబ్మెర్సిబుల్ 7 హెచ్ పి మోటార్లు మూడు గ్రామపంచాయతీలో ఉండగా ప్రస్తుత కార్యదర్శి రాజేందర్ వాటిని అమ్ముకున్నాడు అని పాలకవర్గంలోని ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు మాజీ వార్డ్ మెంబర్లు, రాయపర్తి మండల పంచాయతీ ఆఫీసర్ కి ఎంపీ ఓ కు ఫిర్యాదు చేశారు. రాపాక ప్రశాంత్ అనే వ్యక్తి నా గ్రామ పంచాయతీలో వార్డ్ మెంబర్లను, దూషిస్తున్నాడని, బీరువా తాళాలు కూడా తీసుకుంటున్నాడని, మీరేం చేస్తారో చేసుకోండని దుర్భాషలాడుతున్నారని వార్డ్ మెంబర్లు తెలియజేశారు. ఇతడు మా పంచాయతీలోకి రాకుండా ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గ్రామస్తుల వద్ద మీకు లిస్టులో పేరు వచ్చిందని ప్రతి ఒక్క కుటుంబం వద్ద ఇంటి పన్ను నల్ల పన్ను రూపంలో సుమారు 500 రూపాయల చొప్పున వసూలు చేశారు, ఇట్టి రూపాయలు ఎస్టీవోలో జమ చేయకుండా దుర్వినియోగం చేయడం జరిగింది సర్పంచ్ ఎలక్షన్ల ముందు అభ్యర్థుల వద్ద ఇంటి పన్ను నల్ల పన్ను బిల్లు మొత్తం 97,000 రూపాయలు రాగా పాలకవర్గానికి లెక్క చూపించకుండా దుర్వినియోగ చేయడం జరిగింది ప్రభుత్వ కార్యదర్శి మీద తగిన చర్య తీసుకోవాలని ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, గ్రామ ఉపసర్పంచ్ గుండ్లపల్లి మధు, ఒకటో వార్డ్ మెంబర్ చిట్యాల వెంకన్న, 9వ వార్డు నెంబర్ ఎండి నాజర్, గుమ్మడి రాజు ఎలేంద్రా వెంకన్న పదవ వార్డ్ మెంబర్, మాజీ వార్డ్ నెంబర్ కత్తి నరేష్ ముదిరాజ్, చిన్నబోయిన నాగన్న, కాడ స్వప్న నాగరాజ్, అనుముల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు